రిజిస్టర్డ్.నెం. H. NL. [illegible]

సంపుటి: 56

సంచిక: [illegible]7

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపాదకులు : నెల్లూరు శ్రీరామమూర్తి

5-7-[illegible]

శుక్రవారం

10 పేజీలు

75 పైసలు.

అసమ్మతి వాదులు తొందర పడడం లేదు- తిరుగులేని దెబ్బకు పథకం వేస్తున్నారు!

ప్రముఖ [illegible] శ్రీ [illegible] నాగేశ్వరరావు కాంగ్రెస్ (ఐ) లో చేరాలా? వద్దా? అని తగిన [illegible] తెలుస్తున్నది. శ్రీ నాగేశ్వరరావు కాంగ్రెస్ (ఐ)లో చేరి రాజకీయంగా [illegible] చేస్తారని లోగడ పేర్కొనడం జరిగింది. అయితే దాని ప్రారంభించటోమే కొత్త పార్టీలో చేరాలని [illegible] శ్రీ రామోజీరావు శ్రీ నాగేశ్వరరావును గట్టిగా కోరారు. అందువల్ల ఆ [illegible] [illegible] సంగ్దిగ్ధ వస్థలో పడిపోయారు. రామోజీరావు [illegible] శ్రీ నాగేశ్వరరావును తనవైపుకు తిప్పుకోడానికి ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన సన్నిహితులతో చెప్పింది ఒత్తిడి తెస్తున్నారని తెలిసింది.

ఫలితంగా రామోజీరావే ప్రారంభించనున్న పార్టీ చేరే విషయంలో శ్రీ నాగేశ్వరరావు దాదాపుగా ఒక నిర్ణయానికి వచ్చినట్లు ఇక్కడి రాజకీయవర్గాల వారు చెప్పుకొంటున్నారు. కొత్తపార్టీకి నాగేశ్వరరావు నాయకత్వం వహిస్తారని, పార్టీ [illegible] మాత్రం తెర వెనుక రామోజీరావు వహిస్తారని తెలుస్తున్నది. నాయకత్వం తానువహించే షరతుపైనే పార్టీలో చేరడానికి నాగేశ్వరరావు [illegible] అంగీకరించినట్లు తెలుస్తున్నది. కొత్త పార్టీకి 'తెలుగునాడు' అనే పేరు [illegible] [illegible] తెలుస్తున్నది.

[illegible] కొత్తపార్టీలోకి [illegible] తెలుగుదేశం [illegible] నాయకులను తిప్పుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ నుండి కొత్తగా [illegible] రాజశేఖర్ రెడ్డి కూడా కొత్త పార్టీని సమర్థించడానికి అంగీకరించాడని తెలిసింది. ఇకపోతే తెలుగుదేశం తరపున హోంమంత్రి వసంత నాగేశ్వరరావు రామోజీరావు వర్గంలో చేరిపోవచ్చునని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో రాజకీయ జీవితం ఆరంభించి అత్యంత ఉత్సాహవంతుడుగా పేరుతెచ్చుకున్న శ్రీ వసంతనాగేశ్వరరావు ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు ఏకవ్యక్తి నాయకత్వం కింద వున్న తెలుగుదేశంపార్టీలో ఊపిరాడక సతమతమవుతున్నారని తెలుస్తున్నది. హోం శాఖను [illegible]

మా హైదరాబాదు విలేఖరి

–కొనవ 6వ పేజీలో

పినాకిని తీరం

మంచిపని చేసినదానికి ఫలితమా ఇది?

మంచికిపోతే చెడ్డ ఎదురవుతుందనేది ఇటువంటి దీనేమో! నెల్లూరులో కాంగ్రెస్ భవనానికి ఉద్దేశించిన స్థలాన్ని, మొండి గోడలను తమ కృత్యజ్ఞతావాదానికి సంకేతంగా చేసి అనేకవాళ్ళు ఉన్నారు. ఏళ్ళనుండి భవననిర్మాణాన్ని తలపెట్టుకుంటేనం ఈ కారణంవల్లనేమో వదులుకోవలసివస్తున్నది. ఇప్పటివరకు అజ్ఞాతంలో వుండి పోయిన ఆనం సంజీవరెడ్డిగారు ఒక్కసారి విజృంభించి బ్రహ్మాండమైన భవనాన్ని పూర్తిగా నిస్తూ. అంతటి ప్రశంసలను అందుకుంటున్న ఈ సమయంలో ఆయనమీద ఆరోపణలు చేయడానికి అనుమానాలు రేకెత్తించడానికి. అప్రతిష్ఠ పాలుగావించడానికి హఠాత్తుగా పూనుకున్నారంటే ఏమనుకోవాలి? దానికి రెండేరెండు కారణాలు కనబడుతున్నాయి- అంత పెద్ద భవనాన్ని చూసి కన్నుకుట్టి అయినా వుండాలి; లేదా జిల్లాకాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలో జనార్దనరెడ్డికి వ్యతిరేకంగా దీన్ని ఒక ఆయుధంగా వుపయోగించుకోదలచైనా వుండాలి!

ఆయన 29 తేది తన 'గ్రూపు' సమావేశం జరిపి, అందులో ఎక్కువభాగం ఈ భవనాన్నిగూర్చి, దాని ట్రస్టు గురించి మాట్లాడారట. మరుసటిరోజు దినపత్రికల విలేఖరుల ఎదుట ఇక్కడ అనుచరుల సమేతంగాపోయి ట్రస్టు డీడుకాపీ చూపించి ఇదంతా ఒక కుంభకోణమని చెప్పారట. ఆయన ఈ విషయంలో ఇంత శ్రమ తీసుకోవడానికి కారణం విశ్వంతాకలిని 1 తేది ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వెంగళరావుకు కాంగ్రెస్‌భవనాన్నిగూర్చి చెడ్డగా చిత్రిస్తే, ఆయనకు జనార్దనరెడ్డిమీద దురభిప్రాయం ఏర్పడుతుంది; తద్వారా తాను రాజకీయప్రయోజనం పొందవచ్చుననేది సంజీవరెడ్డిగారి ఎత్తుగడై వుంటుంది. ఎత్తుగడైతే బ్రహ్మాండంగా వుందికాని, పాపం, ఈ విషయంలో ఆయన ఘోరంగా విఫలమైనారని చెప్పకతప్పదు.

ఎందువల్లనంటారా? ఆ భవనాన్ని వ్యక్తిగతంగా చూచిన వెంగళరావు ముగ్ధులైనారు; టవున్‌హాల్ కార్యకర్తలసభలో భవనం విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించి, జనార్దనరెడ్డి కాంగ్రెస్‌కు చక్కని భవనాన్ని కట్టిస్తున్నారని, దాన్ని త్వరలో పూర్తిచేయగలరని, రాష్ట్ర ప్రధాని రాజీవ్‌గాంధీని తీసుకొనివచ్చి ప్రారంభోత్సవం జరిపించగలరని ప్రకటించారు.

ఇక ట్రస్టువిషయానికొస్తే- ట్రస్టును ఏర్పాటుచేయడం మంచిదనే అభిప్రాయం ఆయనలో స్పష్టంగా కనబడింది. కాంగ్రెస్ భవనం సంకల్పించినపుడు 1984 లో టి. వ. చైర్మెన్‌గా రాము ఇమ్మంలో కాంగ్రెస్‌కు రెండంతస్తుల భవనాన్ని కట్టించాలని; అంగళ్ళవల్ల దానికి నెలకు ఐదువేలరూపాయల అద్దె వస్తాయని, అయినా భవనానికి సున్నంకూడా కొట్టడంలేదని ఆయన వెల్లడించారు. దానికి ఒక ట్రస్టును ఏర్పాటు చేస్తే బాగుంటుందనే అభిప్రాయం ఆయనలో ద్యోతకమైంది. సాయంత్రం పత్రికావిలేఖరుల సమావేశంలో కొందరు విలేఖరులు వాగ్గటుకొని ట్రస్టును ఆక్షేపించగా వెంగళరావుగారు ట్రస్టు వుండడాన్ని సమర్థిస్తూ, హైదరాబాదులోని గాంధీభవన్‌కూడా ట్రస్టు వుందని చెప్పారు. ఇద్దరు విలేఖరులు భవనాన్ని జనార్దనరెడ్డి తన స్వంతం చేసుకుంటూ వ్రాసుకున్నారని మళ్ళీ ఒకటి ఆక్షేపణతేగా, వెంగళరావుగారు ట్రస్టు డీడులో విశేషాలు చదివి, ట్రస్టు అధికారం భవనవిర్వాహకు మాత్రమేనని ఇంత స్పష్టంగావుంటే అట్లామాట్లాడుతారేమిటి అన్నారు. అంతే కాదు జనార్దన ఆ భవనాన్ని అంతకష్టపడి కట్టిస్తుంటే ఈవిధంగా చిత్రిస్తారేమిటి అన్నట్లుగావుంది ఆయన వైఖరి.

ఈవిధంగా సంజీవరెడ్డిగారి రెండు రోజుల శ్రమ వృధా అయిపోయింది. అసలు మున్నూట యేళ్ళపాటు కాంగ్రెస్ స్థలం అన్యాక్రాంతమైనా పట్టించుకోనని శ్రీ సంజీవరెడ్డికి భవన నిర్మాణానికి పూనుకొందామని ఏనాడూ కలలో కూడా అనుకోని సంజీవరెడ్డికి; దానికి పూచికపుల్లైనా సహాయం చేయని సంజీవరెడ్డికి నైతికంగా దాన్నిగూర్చి ప్రశ్నించే హక్కు వుందా? 1983 డిసెంబరు ఆఖరు శేషదంతాన్ని శిలాపకానికి తెచ్చుకున్నపుడే, గ్రుడ్డివానికి కూడా కనపడుతున్న ఈ వక్కృష్ణి సంజీవరెడ్డిగారు ఆక్షేపించవూనుకోవడం సాహసంకాదా? ఆయనే కాదు; దాని నిర్మాణంలో పలువంత సహాయ సహకారాలందించని పెద్దమనుషులు సవాళ్ళకు పూనుకోవడం సమంజసంగావుండదు.

కాంగ్రెస్ భవనం ట్రస్టు రహస్యమైనదేమీకాదు; అదొక బహిరంగ పత్రం. ట్రస్టీల సంఖ్యకుకూడా పరిమితి అంటూఏమీలేదు నిర్దిష్ట పరిమితి మొత్తం వ్యక్తంగా విరాళంగా ఇచ్చినా, సభ్యత్వం చేసి ఆర్థికంగా ఇటువంటివారు ట్రస్టులో సభ్యులు కావచ్చు. ఇటువంటివారిని ఎవ్వరమంటే ఉపేక్షింతురో, ఆర్థిక సాయంలో తప్ప. దాని మంచికోసం పనికోగంగా?

ఆ మిత్రునికి ఒక చిన్న సలహా!

అతను నాకు ఆత్మీయ మిత్రుడు; నేనంటే అతనికి గౌరవం, అతనంటే నాకు అభిమానం! ఈ సత్సంబంధాలు మానాలు ఈ నాటికి ఎక్కువోనుంటా పాగుతున్నాయి.

విద్యార్థిదశనుంచీ అతను రాజకీయవాది; ఈనాటికీ అదే దశిస్తాడు. కాని అన్నటు అతనున్నవంటి దుడుకుతనం; వుద్యోగి, పెద్ద వుద్యోగి రాజకీయమైన అభిమాన మునకి మానాలంతవచ్చు; కాని అవి తన పరిధికి పరిమితంకావాలి; అంతగా అయితే రహస్యంగా జరగాలి. అంతేకాని బహిరంగంగా, ప్రత్యక్షంగా ఒక రాజకీయ వాదివలె పార్టీ, మరారాజకీయాల్లో పాల్గొనడం మంచిపనిం ప్రజాయంకాదు; సమర్థనీయమూకాదు. స్నేహితరీత్యానో! కృతజ్ఞతరీత్యానో మాతృసంస్థను చేరి పనిమంతిలో 'దణ్ణం' ఎత్తోప్పాంఉతో వచ్చు; కాని అటువంటి వ్యవహారాలను ఏవగించుకునేవారూ వుంటారని గమనించాలి!

1 తేది నెల్లూరులో జిల్లాకాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక సందర్భంలో ఆ మిత్రుని పాత్ర చూచి ఈ చిన్న సలహా ఇవ్వవలసివస్తున్నది.

జమీన్‌రైతు

కపటనాటకం

రాష్ట్ర ప్రభుత్వం మరొకసారి అమ్మకం పన్ను పెంచింది, అసలే దుర్భిక్షంవంటిన దశలో దుర్భరము, దుర్భరంగావున్న సామాన్యుడి జీవితాన్ని మరింత జటిలం చేసింది.

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పన్నుల పెంచడం ఇది ఎన్నోసారో లెక్కలేదు గత సంవత్సరం ఒకసారి హఠాత్తుగా 25 వస్తువులపై అమ్మకం పన్ను పెంచారు. ప్రజలలో అలజడి రేకెత్తగానే కంటితుడుపుగా ఆరు వస్తువులను మినహాయించారు. అప్పట్లో పెట్రోలు ధరలు పెరిగాయి. కాబట్టి వస్తువులధరలు పెంచక తప్పలేదని ప్రభుత్వం సంజాయిషీ ఇచ్చుకున్నది.

మరి ఇప్పుడు ఏవిపత్తు వాటిల్లిందో తెలియదు. ఒకటి రెండు నెలల క్రితం రాష్ట్రప్రభుత్వం మోటారువాహనాలపన్నును పెంచింది; ఆర్టీసీచార్జీలు పెంచింది; ఇళ్ల స్థలాలపై పన్ను విధించింది; పాలధర ఎక్కువ చేసింది; బీరు, విస్కీలాంటివాటి రెట్టింపుచేసింది; బ్రాందీసారాయిపై సెస్సును రెండింతలుగా పెంచింది; పగటుమనిషి బ్రతుకుపై ఈ భారం చాలనట్లు ఇప్పుడు అటుకులు, పేలాలుకూడా వదలకుండా మరొక 16 వస్తువులపై పన్నులు వడ్డించింది.

ఈ కొత్తవడ్డింపులు ప్రభుత్వ బొక్కసానికి 88 కోట్లరూపాయలు అదనంగా చేరుస్తాయని అధికారుల అంచనా: ఆర్థికసంవత్సరం మధ్యలో శాసనసభలోకూడా సంప్రదించకుండా ఇంత పెద్ద మొత్తంపన్ను విధించడం చాలా శోచనీయం!

అమ్మకపుపన్ను పెంపు ఆర్డినెన్సులో స్పష్టంగా 16 వస్తువులపై పన్ను పెంచినట్లు ప్రకటించారు. కాని మరునాటికల్లా ఉదయం ముఖ్యమంత్రి ఈ ఆర్డినెన్సువిషయమే తనకు తెలియదని విలేఖరులతో ఆశ్చర్యం వ్యక్తంచేశారు. లేదు, లేదు....ముఖ్యమంత్రికి తెలిసే ఆర్డినెన్సు జారీచేశామని అపాయంత్రమే అధికారుల ప్రకటించారు! అసలు ఈ ఆర్డినెన్సులో పన్నులే పెంచలేదని, మల్టీపాయింట్ టాక్సును సింగిల్ పాయింట్ కు మార్చామ, అంతే అని ఇంకొకప్రకటన చేశారు.

అదనపు పన్ను విధించడం ఒకటైతే, ఆ ఆర్డినెన్సు తమకు తెలియకుండానే వచ్చిందని ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు, ప్రధాన కార్యదర్శి ఇట్లా అమాయకత్వం నటించడం ఇంకా విడ్డూరం. ఒకవైపు ప్రజలబ్రతుకు దుర్భరంచేసే నిర్ణయాలు తీసుకుంటూనే, మరొకప్రక్క ఆ ద్రోహం ప్రజలు పసిగట్టకుండా కప్పిపెట్టడానికి ప్రభుత్వం కపటనాటకా లాడడం విచారించదగిన విషయం. ప్రభుత్వ ప్రతిష్ఠను మంటకల్పేదిగా, ప్రభుత్వాధినేతల వల్ల ప్రజలలో విశ్వాసం సడలించేదిగావుంటే లోకటి.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా, సంక్షోభకరంగా వుందన్న విషయం ప్రతి అందరికీ తెలుసు. ఈ కల్లోలాన్నుంచి బయటపడేందుకు ప్రభుత్వం సరైన అన్ని మార్గాలలో కొత్తపన్నులు విధించడం ఒక విధానంగా పెట్టుకుని వున్నదన్న విషయమూ తెలుసు. అయినా కళ్ళుమూసుకుని పాలుత్రాగే పిల్లి సామెతగా ప్రభుత్వం వ్యవహరించడమేమిటి హాస్యాస్పదంగా, వఖ్యేంపాలుగా వుంది.

ఎవర్ని అమాయకులనుచేయడానికి ఈ కపట నాటకాలాడుతున్నారో అర్థంకాదు. ముఖ్యమంత్రికి తెలియకుండా ఆర్డినెన్సులు జారీచేసే ధైర్యం అధికారులకువుందా? అదే నిజమైతే ఆ అధికారులపై ఎందుకు చర్యతీసుకోకూడదు? అమాయకత్వం నటించి, ప్రజలను మభ్యపెట్టగలనని ఎన్ టి ఆర్ అనుకుంటున్నారేమోకాని, వీటివల్ల ప్రభుత్వప్రతిష్ఠ ఎంత దిగజారిపోయిందో, ఎంత మంటపై పోతుందో ఆయనకు అర్థమైనట్లులేదు.

స్కూళ్ల దోపిడీకి అంతమే లేదా?

కాకి అరుస్తూనేవుంటుంది! కడవాడు ఎండుతూ వుంటుంది అనే సామెత, ఇంగ్లీషు మీడియం కాన్వెంట్ల విషయంలో అక్షరాలా నిజమౌతుంది. దొనేషన్లు, బిల్డింగ్ ఫీజు, స్పెషల్‌ఫీజు; కాషన్ డిపాజిట్లు ..ఇంకా పలురకాల పేర్లతో ఇంగ్లీషు మీడియం స్కూళ్లు విద్యార్థులను, తల్లిదండ్రులను యథేచ్ఛగా పీడిస్తున్న తీరుచూస్తుంటే, రాష్ట్రంలో ప్రభుత్వమనేది ఉంటుందా, ప్రభుత్వ శాసనాల చట్టాలకు విలువ, గౌరవం వుందా అని సందేహం కలుగుతుంది.

ఎన్. టి. రామారావు ఎన్నికల ప్రచారంలో చైతన్యరథమెక్కి.. వరవ్యతిమ తల్లిని ఎడిపీఠిక విక్రయించడమూ. హూ.... అని హుంకరించి, పత్ను పట పటకొరికారు. అది చూసిన వెర్రిజనం ఆయన అధికారంలోకివస్తే పెద్ద పెద్ద స్కూళ్లకుకూడా ఉచితవిద్య, బోధన ప్రవేశ పెడతాయేమోనని ఆశపడ్డారు.

కాని, ఇప్పుడు జరుగుతున్నదేమిటి? మున్సిపల్ బడుల బెంచీలకంటే హీనం కావడంతో, తమ పిల్లవాడికి

వాలుగు ఇంగ్లీషు అక్షరాలు నేర్పించుకుందామని ఆశపడే తల్లిదండ్రులను కాన్వెంట్లు పీల్చుకతింటున్నాయి, కేంద్ర సిలబస్‌తో, లక్షల పెట్టుబడితో పబ్లిక్ స్కూళ్ళు విషయం వదిలేయండి. అవి సామాన్యులకు గగనకుసుమాలు, సాదాసీదా పీరిందలనలె వెలుస్తున్న ఇంగ్లీషుమీడియం స్కూళ్లుకూడా వందల వేలల్లో విద్యార్థులనుంచి రకరకాల పేర్లతో గుంజుతున్నాయి. ప్రభుత్వం ఎన్ని శాసనాలుచేసినా, మంత్రులు ప్రతి దినంలో ఎన్ని రాటుకుడున్నరుచేసినా వీరు బెదరడంలేదు.

అసలు ఈ స్కూళ్ళపై ప్రభుత్వానికి అదుపు ఆజమాయిషీ వున్నట్లులేదు. మంగలిషాపు పెట్టుకోవాలన్నా లైసెన్సు కావాలికాని, విద్యార్థి జీవితకాలాన్ని తీర్చిదిద్దేందుకు పెట్టుకోవడానికి ఎవరి అనుమతీ అక్కరలేదు. అనుమతి ఇస్తామన్నా వీరుతీసుకోరు.

నెల్లూరులో హెచ్చుతక్కువ 150 ఇంగ్లీషుమీడియం స్కూళ్ళున్నా, ప్రభుత్వ గుర్తింపు పొందినవి కేవలం కొన్నిమాత్రమేనట, మిగిలినవి ఎన్నివున్నాయో ఏమిచేస్తున్నాయో, ఎక్కడ వున్నాయో అధికారులకు తెలియదు. ఈ అయోమయ పరిస్థితిలో, ప్రభుత్వశాసనాలు ఓవైపు

—కొనసా 10వ పేజీలో

మైకా పతనానికి మిట్కో కారణం కాదు!

మైకా పరిశ్రమ చరిత్రలో కలిసిపో తున్నదా (జూన్ 28) అన్న వ్యాసం పూర్తిగా వాస్తవాలను ప్రతిబింబించలేదు. మైకాపరిశ్రమ ప్రస్తుత దుస్థితికి ప్రధాన కారణం, విదేశీయులకు దీని అవసరం తగ్గడమే! విదేశీయులు మైకాకు ప్రత్యామ్నాయంగా అనేక ఇతరపదార్థాలు వాడుకలోకి తెచ్చారు.

మైకా ఎగుమతిని చేస్తున్న ప్రభుత్వ సంస్థ మీరుచెప్పినట్లు ఎంఎంటి సి కాదు. మిట్కోసంస్థ ఈ వ్యాపారం చేస్తున్నది. మీరుచెప్పినట్లు మిట్కో జోక్యంలేకుండా వ్యాపారంనడిస్తే, ఈపాటికేపరిశ్రమ చరిత్రలో కలిసిపోయి వుండేది. మైకా పరిశ్రమకు జీవంపోసింది మిట్కోమాత్రమే! అదేలేకుంటే మైకాకు గిట్టుబాటుధరరాక ఈపాటికే గనులన్నీ మూతపడివుండేవి. మిట్కోసంస్థ మైకాకు కనీసధర నిర్ణయించి, పరిస్థితులనుబట్టి ధరపెంచుతూ వున్నందువల్లనే మైకాకు సరైన విలువ వస్తూంది. చిన్నతరహా వ్యాపారస్తుల

మేము-మీరు

నుంచి సరైనధరకు కొనటంలో మిట్కో ప్రోత్సాహకంగాపనిచేస్తూంది. ప్రైవేటు ఎగుమతిదారులు, మిట్కో కంటే 30 నుంచి 35 శాతం తక్కువధరకు కొనడమేకాక, డబ్బుకూడా కాలాంతరంగా ఇస్తున్నారు.

ఈ పరిస్థితులలో మిట్కో సంస్థ, ప్రైవేటు వ్యక్తులు చెరి 50 శాతం మైకా ఎగుమతిచేయడం సమంజసమైనవిషయం వ్యాపారమంతా ఒక్కరిచేతిలోకి పోతే పరిశ్రమ పరిస్థితి ఆధ్వాన్నమయ్యే

—కొనసా 10వ పేజీలో

జమీన్‌రైతు 5-7-35 సంచికనుండి

50 ఏళ్ల క్రితం ఈవారం

హత్యాలేదు, గిత్యాలేదు బ్రతికేవున్నాడు

కడపజిల్లా కొండాపురం పెద్దబాలిరెడ్డి అనువాతను 10 మాసాలనాడు హత్య చేయబడ్డాదనుకున్నారు. పోలీసు మామూలు తర్మకాండంతా జరిపారు. ఈ సందర్భంలో పెదబూమిరెడ్డి వగైరాలను అరెస్టుచేశారు. హత్యా నేరమూ మోప బడెను. సాక్ష్యాలబడకూ విచారించ బడిరి. ఒక సాక్ష్యముమాత్రము 22 ...తి విచారించనైయున్నది. ఇంతలో అకస్మాత్తుగా సాక్ష్యం పోలీసుదగ్గరనుండి అమ్మలమడుగు పోలీసు, సర్కిల్ ఇన్స్పెక్టరు తంతివచ్చెను; దాన్నిచూడగా హత్యచేయబడ్డ బాలిరెడ్డి బ్రతికియున్నా డని వున్నది. విభ్రాంతిపోయినారు. మేజిస్ట్రేట్ విచారణ ఆపాడు. విచారించబడ్డ వయ్యి అను మాదిగవానికి మూత్రము దిగదీసి 3-7-35 ఉదయం 7 గంటలకు అతని బంధువులు కలువాయి ఆస్పత్రికి తీసుకొని వచ్చినారు. ఆ దినం సాయంత్రము 7 గంటల వరకుకూడా కిడ్డీ వేయలేదు, వాడు ఆత్మకూరుకు తీసికెళ్ళారు. అట్లా వేయకుండుటకు తన సోమరితనమో, చేతకానితనమో, లేక మరియే కారణమో తెలియదు. అన్నమో రామచంద్రాయని అల్లాడు ఈ బీదవారికి మాలాటి డాక్టర్లుండు ఆసుపత్రివల్ల ఏమిలాభము, ప్రజల డబ్బు జిల్లాబోర్డు మూలమున ఈ విధముగ వృథావ్యయ మగుచున్నదని బోర్డువారు గమనింతురు గాక!

కలువాయి డాక్టరుగారి సోమరితనం

బిల్లుపాటి గ్రామస్తుడు, బిల్లుపాటి గుక పాకలం వాగ్మూలాలు. ప్రకటిస్తే కొత్తలలో జరిగే కేసుల యదార్థాలు లోకానికి తెలుస్తుంది. • • •

——

తిరుమలలో అలజడి రేపింది ప్రభుత్వం

అన్యాయాన్ని ఎదుర్కోవాలి కాని మతం మార్చుకుంటే లాభం?

తిరుమలగిరివాసులు, కొన్ని వేలమంది మంది, హిందూమతాన్ని విసర్జించి ఇస్లాం స్వీకరిస్తారట. 29 తేది పీఠాధిపతి పెట్టి గాని మరీ తమ నిర్ణయం ప్రకటించారు.

హిందూధర్మ పరిరక్షణార్థం ఆంధ్ర అంతరాంతరాలలో కోట్లాది ద్రవ్యాన్ని ప్రచారంలో ప్రమాణంగా వెదజల్లుతున్న తిరుమల దేవస్థానం సన్నిధిలో, మతాంతీకరణ, అంటే మనమ్మ దిగ్భ్రాంతి కలుగుతుంది.

పైగా వీరేమీ కూటికి, గుడ్డకు లేనివాళ్ళు కారు! ధనమో పరాయి ప్రలోభమో ఈ నిర్ణయానికి కారణం కాదు! ఇస్లాం మతస్తులనుంచి ఆహ్వానం, ఒత్తిడి లేదు; హిందూమతంపై విరక్తి కలిగినవాళ్ళు కారు; కాషాయ ప్రభుత్వ నిరంకుశ ధోరణి, దేవస్థానం అధికారుల మానవత్వమెరుగని ప్రవర్తన వీరి ఈ నిర్ణయానికి ప్రేరణలు; తెలుగుదేశం ప్రభుత్వం గద్దె నెక్కిన ఈ మూడేళ్ళనుంచీ, తమకు ఎదురౌతున్న పీడన, వేధింపు అత్యాచారాలకు నిరసనగనే, మరొక మార్గాంతరం లేకనే ఈ కఠిన నిర్ణయం తీసుకోవలసి వచ్చిందని తిరుమలలోని ప్రముఖ డాక్టరు శ్రీ కె. రామయ్య చెప్పారు.

ఎన్.టి రామారావుకు తిరుమల వాసులపట్ల ఎనలేని భక్తిశ్రద్ధలు. వాటిని ప్రదర్శించుకోవడానికి అనేక

ఏడుకొండలవాణ్ణి వెళ్ళిపొమ్మంటున్నాడు!

పూరితమైన నిర్ణయాలు చేయడంవల్లనే వస్తున్నాయి ఈ కంటకాలు!

తిరుమలగిరిని వాటికన్ సిటీతరహాలో పూర్తిగా మతపరమైన నగరంగా మల్చాలన్నది అన్నగారి అభిమతమట, ఇందుకోసం ఆయన తిరుమలనుంచి స్థానికులందరినీ తొలగించాలని ఆదేశించారట. కొండమీద స్వామివారికి తప్ప, మానవ మాత్రులెవరికీ ఆస్తిపాస్తులు, ఇళ్ళు వుండరాదని శాసించారట.

హిందువులందరికీ పరమ పవిత్రమైన పుణ్యక్షేత్రంలో కాపురాలు చేయడంవల్ల మద్యమాంసాల వినియోగంతోపాటు సంసారుల శారీరక వాంఛలుకూడా నిర్వర్తించుకుంటున్నారని ఇవి స్వామివారి పవిత్రతకు అపచారమని ఎన్.టి.ఆర్. ఉద్దేశ్యం. అందువల్ల కొండపై కాపురాలేకుండాచేస్తే, ఈ 'పాప' కృత్యాలు నివారించబడతాయని ఆయన ఆలోచన.

రాజాతలచుకుంటే దెబ్బలకు కొదువా? అన్నగారు తలచుకుంటే ఆర్డినెన్సులకు కొరతా? అనుకున్నదే తడవుగా, జూన్ 16 తేది అయనొక ఆర్డినెన్సు విడుదల చేశారు. దీనిప్రకారం తిరుమలలోని దాదాపు 25 వేలమంది జనాభా తక్షణం కొండదిగిపోవాలి: కొండపైనవున్న వారి ఇళ్ళు వగైరాలు, ఇతర ఆస్తులు పత్యవ్యం ప్రభుత్వపరం చేయాలి.

తరతరాలుగా తిరుమలేశుని సన్నిధిలో, ఆయనసేవలో, కాలం గడుపుతూ, ఆయన యాత్రికులవంటే జీవనవృత్తి సంపాదిస్తూ జీవిస్తున్న వేలాది కుటుంబాలను రాత్రికిరాత్రి ఊరు ఖాళీచేసి వెళ్లమంటే మాటలా? ఎవరికైనా మనసొప్పుతుందా?

నిజానికి దేవుడిమేలుకోసం, యాత్రికుల సౌకర్యంకోసం తమ ఆస్తుల త్యాగం చేయడం తిరుమలగిరి వాసులకు కొత్త కాదు. ఈ మధ్యనే కట్టిన కొత్త క్యూ కాంప్లెక్సుకోసం దక్షిణ మాడవీధి సమస్తం ఖాళీచేసి ఇచ్చారు; సన్నిధివీధి వెడల్పుకోసం, జీవనాధారమైన అంగళ్ళు కూడా వదలుకున్నారు. అయితే అవన్నీ అయా స్థానికుల సహకారంతో, అమోదంతో, పరస్పరాంగీకారంతో అధికారులే శాశ్వత్యంగా జరిపిన పనులు. ఇప్పుడు అమలు జరుగుతున్నది ప్రభుత్వ నిరంకుశాధికారం.

అప్పటికీ, దేవాలయానికి ఒక్క కిలోమీటరుపరిధిలోపల అన్ని ఇళ్ళు, సత్రాలు ఖాళీచేసి ఇవ్వడానికి స్థానికులు అంగీకరించారట అందుకు ప్రత్యామ్నాయంగా దేవాలయానికి దూరంగా కొండపైనే తమకు ఇళ్ళు, స్థలాలు కేటాయించమని వీరు కోరారు.

ఇందుకు దేవస్థానం అధికారులు అంగీకరించలేదట, స్థానికులందరూ కొండ ఖాళీచేసి వెళ్ళిపోతే, తిరుపతికి నాలుగైదు కిలోమీటర్లదూరంలో కొత్తగా అభివృద్ధి చెందుతున్న మంగళం గ్రామంలో స్థలాలిస్తామని, అక్కడే ఇళ్ళుకట్టుకోవాలని ఆదేశిస్తున్నారట.

ఈ చర్చలు, సంప్రదింపులు ఒకప్రక్క జరుగుతుండగానే, ఆర్డినెన్సు వచ్చిపడింది. అప్పటినుంచి దేవస్థానం అధికారులు నిర్దాక్షిణ్యంగా, మానవత్వం లేకుండా, స్థానికుల ఇళ్ళపైబడి తట్టాబుట్ట వీధుల్లోకి విసిరి, స్వాధీనం చేసు

—కొనసాగింపు 8వ పేజీలో

కందుకూరులో కొత్తరకాల పైర్లు

కందుకూరు డివిజనులో కొత్తరకాలను ప్రవేశపెట్టడంద్వారా పెట్టుబడుల అదుపు, అభివృద్ధి చేయడానికి ప్రయత్నాలు జరుగుతాయి. వరి, కందిపైరులలో అధికదిగుబడి రకాలను ఈ ఏడాది ప్రవేశపెడతామని కందుకూరు సహాయ వ్యవసాయాధికారి శ్రీ జి. సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

వరికి సంబంధించి జె.ఎం.ఆర్. 7703, 7704 అనే రెండు రకాలు ప్రవేశపెడుతున్నారు. ప్రస్తుతం ఈ డివిజనులో సి.పి. 75, బి.జె. 560 రకాల వరి సాగుచేస్తున్నారు. వీటికంటే, కొత్త రకాలు ప్రయోజనాత్మకతగా వుండగలవని అధికారుల భావన.

కందికి సంబంధించి బి.ఎస్.పి.ఎల్. 2070, 875 మినికెట్లను విడుదల చేస్తున్నారు.

శనగ్న విషయంలో నూ ప్రయోగాలు జరుగుతున్నాయి ఎన్.సి.యు. 346, 351, 386, సి. జె. 845 రకాలను ఖరీఫ్ సీజనుకు విడుదలచేస్తున్నారు. ఈ రకాలకు సంబంధించి కందుకూరు ప్రాంతంలో మేలురకం విత్తనాలు లభ్యం కానందువల్ల పొదలకూరు చిరుధాన్య పరిశోధనాకేంద్రమునుంచి తెప్పించి, రైతులకు అందచేశారు. వేరుశెనగకు సంబంధించి కూడా 240 మినికిట్లు విడుదలైనాయి.

వరి విషయంలోనూ అధికారులు అధికదిగుబడిరకాల సాగుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు, నెల్లూరుజిల్లాలో విశేషవ్యాప్తిలో వున్న ఎన్.ఎల్.ఆర్. 9672, 96, ఎన్.ఎల్.ఆర్. 27999 రకాలను కందుకూరులో సాగుచేసి వరి రకాలనుబట్టి ఇక్కడా వ్యాప్తికి తెచ్చేందుకు ప్రయోగం జరుగుతున్నది. ఇవన్నీ అధికదిగుబడి రకాలుగా నెల్లూరులో రుజువైనాయి.

రైతులోకం

బోడుబోటుకు తట్టుకోగల రకాల అన్వేషణలో భాగంగా ఎం.టి.యు. 5182, 5293 రకాలను ప్రవేశ పెడుతున్నారు.

చెరువు ఆధారంగా సాగుచేసే పొలాలకు అనుకూలమైన ఐ.ఆర్. 36, ఐ.ఆర్. 136-25 రకాలనుకూడా ఈ సీజనలో ప్రవేశపెడుతున్నారు. అంతర్వంగా వాట్లువేసినా దిగుబడి తగ్గని అధునిక రకాలివి; కందుకూరువంటి కుర్వృష్టి ప్రాంతంలో వీటి ఉపయోగం ఎంతైనా వుంటుందని భావిస్తున్నారు. ప్రాక్టికలంగా 200 మినికిట్లు విడుదల చేశారు; ఫలితాలు బాగుంటే, రైతులందరికీ విత్తనాలు అందజేస్తారట.

ఇనుకుడు భూములకు పనికివచ్చే టి.పి.టి. 3291, ఎ. జెడ్. ఎ. 110 వరి రకాలనుకూడా విడుదలచేశారు. —

నెల్లూరు ముచ్చట్లు

విహార్మకుడు

కొత్త కలెక్టరు

కొత్త కలెక్టరుగా [illegible] జాయింట్ [illegible] శ్రీ డి. కె. [illegible] నియమింపబడినారు. ఆయన ఎప్పుడు వార్జి తీసుకునేది తెలియదు.

మంత్రుల పోటీ

నెల్లూరుపైన [illegible] గానే వుంది; జిల్లా మంత్రి [illegible] శ్రీనివాసులురెడ్డి గారికి [illegible] నెల్లూరు [illegible] రాజకీయ [illegible] ఎక్కువగా ఎందుకోమరి. మంత్రులకు అన్న గారు [illegible]

గతవారంలో చిన్ననీటిపారుదలమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి, వారి [illegible] అన్నగారికి డిపాజిట్ రాదు [illegible] తెలుగు దేశంలో [illegible] చేశారు.

[illegible] శ్రీ కరణం రామచంద్ర [illegible] 7 తేది [illegible]

జాయింట్ కలెక్టరు మార్చుకోడా?

ఇప్పుడు ఇన్‌చార్జి కలెక్టరైన శ్రీ [illegible] దయాదాక్షిణ్యాలు [illegible] పోలీస్‌కోరి? వీరు [illegible] ఒక పేదవాని [illegible] గతవారం [illegible] మరో [illegible] తెలియవచ్చాయి.

20 తేది ఉదయం 11 గంటలప్పుడు రామతీర్థంనుండి (ఎ.పి.జి. 4142) [illegible] పుష్కరవిహారంగా వస్తూ [illegible] చేసిందని; ఆ [illegible] జాయింట్ కలెక్టరుగారు ఓవర్‌టేక్ చేసినందుకు [illegible] యూనిఫారం తేసుకోవడంతో [illegible] చేయకుండానే [illegible] దట.

ఓవర్‌టేక్ చేయడం, యూనిఫారం లేకుండడం నేరాలు; కాని దానికి కేసు పెట్టాలి లేక [illegible] చేయాలి, కాని వైగా [illegible] కొట్టడమేమిటి? [illegible] పోలీస్ అధికారి [illegible] అర్థం చేసుకోగలం; [illegible] ఐ. ఎ. ఎస్. అధికారి [illegible] ఓవర్‌టేక్ చేయడం నేరమైతే, ఒక వ్యక్తి మీద [illegible]

* * *

28 తేది నెల్లూరు [illegible] ఒక పేదవాని నోటు కొట్టారు [illegible]

వావిలేటిపాడునుండి పేద ముస్లింలు ఎండుగడ్డి కొని, చిన్న కట్టలుగా కట్టి, [illegible] అమ్ముకొని బ్రతుకుతారు, అలాంటి వారి వృత్తి, జీవనాధారం అది, 28 తేది సాయంత్రం ఆరుగంటలప్పుడు జాయింటు కలెక్టరు గారు [illegible] ఇంటికిపోతూ, ట్రాఫిక్‌కు అడ్డంగావుందని షేక్ గౌస్ బాషాను పట్టుకొని, అతని గడ్డిని దగ్గరలోని జిల్లా ప్రైజరీ [illegible] తగులపెట్టించి [illegible] కాని అతన్ని కొట్టలేదట. ఆ గడ్డి విలువ యాభై రూపాయలు [illegible] అతనిమీద కేసు పెట్టింది [illegible] విధించి చేయడం [illegible] ఆ పేదవాణ్ణి [illegible] విలువైన గడ్డిని అగ్నికి ఆహుతి చేయడం బాధ్యతగల అధికారి చేయదగిన పనా?

దయాదాక్షిణ్యాలు మాట. వారు ఎంతో మర్యాదగా, సంస్కారవంతంగా వుంటారని; అని అందరి అభిప్రాయం. అటువంటి అధికారి ఇట్లా ఎందుకు ప్రవర్తిస్తున్నట్లు?

ప్రభావతమ్మ శవం వచ్చింది

గత 23 తేది విమాన ప్రమాదంలో దుర్మరణంపాలైన శ్రీమతి [illegible] ప్రభావతమ్మ భౌతిక కాయం ఐర్లెండు నుండి 4 తేది గూడూరుకు తీసుకరాబడి, అంత్యక్రియలకోసం తల్లిగారి గ్రామమైన [illegible] తరలించబడింది.

ప్రభావతమ్మ (34) న్యూయార్కులో ప్రొఫెసర్‌గా వున్న శ్రీ ఎం. శ్రీనివాసులురెడ్డి అర్ధాంగి; మగ్గురు బిడ్డల తల్లి; [illegible] శ్రీ [illegible] చంద్రారెడ్డి కుమార్తె. [illegible] రోజులైనా మృతదేహం ఏమాత్రం చెడిపోలేదట.

సిండికేట్ సభ్యత్వం

వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సిండికేట్ సభ్యునిగా [illegible] కాలేజి మాజీ ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డిని నామినేట్ చేయడం న్యాయం కాదని ఎకనామిక్స్ లెక్చరర్, [illegible] కార్యదర్శి శ్రీ సి. వెంకట[illegible]రెడ్డి ఒక ప్రకటనలో విమర్శిస్తున్నారు. వయస్సేకాక, మోకాలి నొప్పివల్ల ఆయన పిలబడలేకుండా వున్నారని, మనిషి సహాయం లేకుండా నాలుగడుగులు వేయలేకుండా వున్నారని, సిండికేట్ సమావేశాలకు హాజరయ్యే స్థితిలో లేదని, ఆయన సేవలేమైనా [illegible] తీర్చుకోడానికి ఆయనకు తెలుగుదేశం ప్రభుత్వం [illegible] వెంకటరామిరెడ్డి ఆరోపిస్తున్నారు. సుబ్బారెడ్డి గారు [illegible] సభ్యత్వాన్ని తిరస్కరించి వుంటే బాగుండేదని ఆయన అభిప్రాయం.

వెంకటరామిరెడ్డి ఆరోపణలతో, [illegible]

[illegible] మాకు సంబంధం లేదులాని. మొదిన్న [illegible] సుబ్బారెడ్డిగారు సభ్యత్వాన్ని తిరస్కరించివుంటే ఎంతో ఆదర్శవంతంగా వుండేదనిమాత్రం [illegible] యూనివర్శిటీ సిండికేట్ సభ్యత్వమనేది అంత [illegible] కాదుగదా!

ఇల్లాలి మానభంగం. చిత్ర వధ!

అలకం[illegible] మండలం [illegible] అగ్రహారంలో 1 తేది రాత్రి 9 గంటల సమయంలో కొందరు వ్యక్తులు [illegible] (30) అనే గిరిజన [illegible] పై అత్యాచారం [illegible] అతని భార్య [illegible] అపహరించుకొని పోయి [illegible] అమె [illegible] కత్తితో [illegible] పొడిచారట; [illegible] అమె చిత్రవధ అనుభవించింది. హంత[illegible] తో మూర్ఖు [illegible] ఆమెకొంటున్నారట. [illegible] అద్దరు [illegible]

[illegible] ఇంతవరకు పట్టుబడలేదు. [illegible] పోలీస్ స్టాండం చేసు [illegible] తెలుస్తున్నది.

ఇందుపూరు హత్య

[illegible] ఒక [illegible] హత్యకు గురయ్యాడు. విశ్వసనీయమైన వార్త వివరాలు తెలియలేదు.

జీవితఖైదు

7-1-85 తేది [illegible] రెడ్డిపాలెంలో [illegible] అతిదగ్గర [illegible] 16 సంవత్సరాలుగాడు [illegible] హరించుకపోయాడని. అతని [illegible] బెల్లంకొండ [illegible] సమ్మ. [illegible] సాటి [illegible] మోపబడిన

—కొనసాగింపు 8వ పేజీలో

• శ్రద్ధాంజలి •

నా భార్య

లింగారెడ్డి సుజాతమ్మ

26-6-85 తేది బుధవారం ఉదయం 3-30 గంటలకు అకస్మాత్తుగా మమ్ము దుఃఖసాగరమున ముంచి దైవసాన్నిధ్యం చేరింది. అమె పవిత్రాత్మకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

లింగారెడ్డి చంద్రశేఖరరెడ్డి

L.C. Reddy, Lecturer Govt. Polytechnic

6/546, Arunachalam Street, Stonehousepet, Nellore-2

కుమారులు : లింగారెడ్డి వెంకటేశ్వరరెడ్డి

" అశోకకుమార్ రెడ్డి

కలివేటి చంద్రారెడ్డి-అన్న కలివేటి కొండమ్మ-తల్లి

టెండరు ప్రకటన

కోవూరు తా., అల్లూరుపాడు గ్రామ పంచాయతీకి 40 w. 4 అ. ట్యూబ్ లైట్ సెట్స్–8 సప్లయిచేయుటకు అనుభవజ్ఞ డీలర్ల వద్దనుండి రు. 25/– దరావత్తు చెల్లించి సీల్డు టెండర్లు 16–7–85 తేది మధ్యాహ్నం 12 గం. వరకు సీల్డు టెండర్లు ఆహ్వానించబడు చున్నవి. అదేరోజు మ 12.30 గం. టెండర్లు తెరవబడును మిగత వివరములు పంచాయతీ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

–యేకొల్లు వెంకురెడ్డి
సర్పంచ్

జిల్లా రైతు నేత శివారెడ్డి శేషురెడ్డి కుమారుడు డాక్టర్ ఆదిత్యకుమార్ ఎం.ఎస్.సి పి హెచ్.డి, ఇండితో వివాహం జూన్ 28 తేది నెల్లూరులో జరిగింది.

జిల్లా కాంగ్రెస్

(ఆఖరు పేజీ కొరవ)

అయితే ఉదయగిరి నారాయణ రెడ్డి, మైపాటి మునైక ఖలీఫ: ఎమ్.ఎస్ యు.డి. అయితే విజయకుమారరెడ్డి; ఇహంకా ప్రీలాన్స్ పొలిటీషియన్స్ మంది అయితే ఆల్లూరు ఆదిశేషారెడ్డి .... ఈ విధంగా ఎన్నెన్నో పేర్లు విన బడ్డాయి. జనార్ధనరెడ్డి ఎవరిపేరూ చెప్పినట్లులేదు, ఎవరికీ ప్రచారంచేసినట్లులేదు. అసలు పేరుచెప్పడానికి వెంగళరావు జనార్ధన రెడ్డికి అవకాశమిచ్చారా అనేదే అనుమానం. కాని జనార్ధన రెడ్డి అభ్యర్థి గునుపాటి రామచంద్రారెడ్డి అనేమాట సత్య దూరం వ్యాపించింది. కాని జనార్ధన రెడ్డి నాయుడుగారి వద్దిగారు; ఒకసారి రాజీనామా ఇచ్చి నట్లు ప్రకటించిన తాను అధ్యక్షతను ఆశించటం బాగుండదని చెప్పారు. కె.వి. సుబ్బారెడ్డిని అడిగారు, ఆయనా తనకా వుద్దేశ్యం లేదన్నారు; సుబ్బారెడ్డిగారిని అరోజు వుదయం గునుపాటికూడా గట్టిగా అడిగాడట -మీకు అభిప్రాయ మంటే చెప్పు, నేనుసంతోషంగా తప్పు కుంటాను అని; కాని సుబ్బారెడ్డి అప్పుడూ తనకటువంటి అభిప్రాయం లేదన్నాడట జనార్ధనరెడ్డి వర్గంలో ఇంకెవరూ అధ్యక్షతను ఆశించినవారు వున్నట్లులేదు, ఈ పరిస్థితుల్లో, ఈ వాతా వరణంలో అందరూ వెంగళరావుగారు వున్న గెస్టుహౌస్‌కు చేరుకోవడం జరి గింది.

అక్కడ అనూహితంగా, దీ గ్రూపు మ గారిపే పెద్దగా కథ అడ్డం తిరిగింది; పైవాళ్ళు పైనే వున్నారు; కింద జరగాల్సింది జరిగిపోయింది; ముగ్గురు ఎం. ఎల్. ఏ.లు, వంజీవరెడ్డి, పెళ్ళకూరు రామచంద్రారెడ్డిగార్లు కె.వి. సుబ్బారెడ్డి పేరు చెప్పారట; వెంగళరావు గారు జనార్ధనరెడ్డికి ఇదంతాచెప్పి మీకే మైనా అభ్యంతరం అని అడిగాడట- తన మనిషి అనుకునే సుబ్బారెడ్డికి జనార్ధనరెడ్డి ఎందుకు అభ్యంతరం చెప్తారు; తనకు ఆక్షే పణ లేదన్నాడట, అంతే వెంగళరావు గారు కె వి. పేరును 'ఓకే'చేసేసినారు తర్వాత సమావేశంలో పాల్గొనడానికి టవున్‌హాలుకు పోయారు; సమావేశానం తరం వెంగళరావుగారు గెస్టుహౌస్‌లో జరిగిన చర్చ-నిర్ణయం సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా కె. వి. సుబ్బారెడ్డిగారిని నియమించినట్లు ప్రకటించారు.

కె. వి. సుబ్బారెడ్డి నిర్ణయం సంజీవ రెడ్డిని సంతోషాంతరంగుడ్ని చేసినట్లుంది, ఇక సంతోషపడాల్సిన విషయమో, ఆశ్చ ర్యపడవో పాతకులే నిర్ణయించుకోవడం బాగుంటుంది. సుబ్బారెడ్డి అధ్యక్షకు అన్నివిధాల అర్హుడు. టవున్‌హాలు అర్థ, అంగ, శరీరబలం కలిగినవాడు; ఓసిగ్గా జిల్లా అంతా తిరగగలిగిన యువకుడు, 'ఏకాభిప్రాయంగా' జి. కాం. అధ్యక్షుడైన శ్రీ సుబ్బారెడ్డిని మనసారా అభి నందిస్తున్నాము.

టవున్‌హాలులో జరిగింది పేరుకు కార్యకర్తల సభ; వాస్తవంగా అది బహి రంగసభే. హాలేకాదు, టవున్‌హాలు ప్రాంగణంకూడా కిటకిటలాడింది. అధ్య క్షతవహించవలసిన జనార్ధనరెడ్డి సభకు రావడం రెండునిమిషాలు ఆలస్యం అయింది; ఆయనలేకుండానే సభను ప్రారంభించడానికి వెంకటరత్నం నాయుడుగారు ప్రయత్నించబోగా, సద స్యులు జనార్ధనరెడ్డి రాకుండా మొదలు పెట్టడానికిలేదని అడ్డుతగిలారు; ఆయన రాగానే సభ పార్టీపరమైన విజయవం తంగా జరిగిపోయింది. జనార్ధనరెడ్డిని దూరంగా వుంచుతున్నారా అనే అను మానం ప్రజల్లోకలిగి అవిధంగా అడ్డు తగిలారేమో తెలియదు;

ఒక్కమాటలో చెప్పాలంటే సుబ్బా రెడ్డిగారి అభ్యర్థిత్వానికి అందరూ సుము ఖులే; అటువంటప్పుడు రహస్యంగా దిన మంతా ఇంతతంతు జరగవలసిన అవ సరమేమిటా అనేది ఈ విలేఖరికి ఈ నాటికి అర్థంకాని సమస్య.

హైదరాబాదు లేఖ

(మొదటి పేజీ కొరవ)

ముఖ్యమైన నిర్ణయాన్ని రామారావే తీసుకుంటున్నందువల్ల శ్రీ నాగేశ్వరరావు అలాంటి మంత్రిగా వ్యతంత్రించి ఏంచేయ లేకపోతున్నారు. కనీసం విధాన ప్రక టన చేయడానికికూడా ఆయన భయపడి పోతున్నారు. పైపెచ్చు సబ్‌ఇన్‌స్పెక్టర్ల స్థాయినుంచి పోలీసుగారిలో ముఖ్యమైన బదిలీలన్నీ ముఖ్యమంత్రి అల్లుడు శ్రీ చంద్రబాబునాయుడు నిర్వహిస్తుండ డంతో ఆయన అగ్గిమీద గుగ్గిలంలాగా లాగా మండిపడుతున్నారు. అందువల్ల మంత్రివర్గం స్థాయిలో వచ్చే తిరుగు బాటుకు శ్రీ వసంతనాగేశ్వరరావు నాయ కత్వం వహించే సూచనలు ఉన్నాయి. దేవాదాయశాఖ మంత్రి శ్రీ యతిరాజా రావు పరిస్థితికూడా ఇదేమోనన్నట్టుంది. శ్రీ యతిరాజారావు ఒకప్పుడు శ్రీ వెంగళరావు మాటనే వేదవాక్కుగా భావించేవారు. పార్టీ మారినప్పటికీ ఆయ నకు జలగం శ్రీ జలగంపై భక్తి ప్రవ త్తులు తరగలేదని అంటున్నారు. అయితే అదే ఆయన కొంప ముంచు తుందని ఊహిస్తున్నారు. వెంగళరావుతో ఆయన సంబంధాలను దృష్టిలో ఉంచు కొని చంద్రబాబునాయుడు ఆయ నపై రామారావుకు చెప్పి దీనిపై శ్రీ యతి రాజారావు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, సమయం వస్తే ఎదురు దెబ్బతీ యడానికి ఆయన వెనుకాడకపోవచ్చునని రాజకీయవర్గాలవారు వ్యాఖ్యానిస్తున్నారు. ఇలా చెప్పుకుంటూపోతే మంత్రులు శ్రీయుతులు జానారెడ్డి, మహేశ్వరరావు, శ్రీపతి ప్రతిభాభారతి; అందరికన్నా చిరకాల (తిరుగుబాటుచేసే తత్వంలో) శ్రీ శ్రీనివాసులురెడ్డి అసంతృప్తితో ఉడుకుతున్న మంత్రుల లెక్క లోకి తీసుకోవచ్చు. అయితే వీరు ముందడుగు వేయరని ముందుగా ఎవ రైనా వెళ్ళి రంగం సిద్ధంచేస్తే వారిని అనుసరించేందుకు సిద్ధమవుతారని రాజ కీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ అటు పార్టీ పరంగాను, ఇటు మంత్రివర్గ పరంగాను చీలిక తీసు కొని వచ్చేందుకు సకత్వంటీగా సరక రణ జరుగుతున్నది. రామోజీరావుకు శ్రీ రామారావుకు సంధికుదర్చడానికి జరి గిన ప్రయత్నాలు బెడిసికొట్టినట్లు తెలి సింది. గండిపేట పార్టీ సమీక్ష సమావే శానికి ఒకరోజు ముందు శ్రీ రామారావు రామోజీరావు ఇంటికివెళ్ళి 45 నిము షాలు చర్చలు జరిపినా ప్రయోజనం కలగలేదని అంటున్నారు.

నాదెండ్ల భాస్కరరావు వర్గం దేను అనుభవాల దృష్టిలో ఉంచుకొని ఈ సారి శ్రీ రామారావును పదవినుంచి తప్పించేందుకు నిపుణంగా ఏ రీతిలో వ్యూహాన్ని రూపొందించాలని అసమ్మతి వాదులు భావిస్తున్నారు. అసమ్మతి వర్గం ఉద్యమాన్ని క్రమంగా నిర్మించి ప్రజల దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేయకపోవ డంవల్లనే భాస్కరరావు విఫలమయ్యారని, అదేతప్పు తాము చేయకూడదని వారను కొంటున్నారు. రామారావు ఎడాపెడా పన్నులు వేస్తుండడం, ఆయన మంకుపట్టు మొండి తిరిగిన మిత్రపక్షాలు ఆయనను తీవ్రంగా విమర్శిస్తుండడం వంటి కారణాలవల్ల పట్టణప్రాంతాల ప్రజ లలో అసంతృప్తి క్రమంగా శరవేగంగా తొలగిపోతున్నాయి. అయితే గ్రామీణ ప్రాంతాల ప్రజలలో మాత్రం రామారావు ప్రభావం చెక్కుచెదరకుండా కొనసాగు తున్నది. అందువల్ల వారినికూడా జాగృతం చేసేవరకు తొందరపడకూడదని అస మ్మతి వాదులు భావిస్తున్నారు. ఇప్పుడు అందుతున్న సూచనప్రకారం అస మ్మతి వాదుల కార్యకలాపాలు డిసెం బరు నాటికల్లా ఉధృతమయ్యే అవకాశాలు వున్నాయి. ——

(కవ పేజీ కొరవ)

నెల్లూరు జిల్లా పెనమ్మాజడ్జి శ్రీ బి. శివ సాంబమూర్తిగారు విచారించిఇద్దరికి యావ జ్జీవశిక్ష విధిస్తూ 4తేది తీర్పుచెప్పారు.

ప్రాసిక్యూషన్ తరుపున పి. పి. శ్రీ టి. రామమూర్తి, ముద్దాయిలపక్షంగా శ్రీ వి. అనంతరామయ్య, శ్రీ ఆర్. సత్యనారా యణ వాదించారు.

నెల్లూరు బజారు

మొలగొలుకులు	(74)	పుట్టి	1650-00
,,	(72)		1600-0
ఐ. ఆర్. 20		,,	1400.
2008			1850-0

చిన్నచిన్న చిత్రాలు శతదినోత్సవాలు చేసుకుంటుంటే

కథలోపసలేని పెద్దచిత్రాలు చతికిల పడుతున్నాయి!

హేమాహేమీలతో, అత్యధిక వ్యయంతో, ఖరీదైన దర్శకులతో, కొమ్ములు తిరిగిన నిర్మాతలు బ్రహ్మాండంగా తీసిన భారీచిత్రాలకన్నా- చిన్నతారలతో, తక్కువబడ్జెట్‌తో ఎస్. గోపాలరెడ్డి తీసిన "మాపల్లెలో గోపాలుడు" చిత్రం జూలై 30 న శతదినోత్సవం జరుపుకోబోతోంది. తెలంగాణాలో ఈ చిత్రం నెల్లూరు కావేరీ థియేటర్‌లో నూతనరికార్డు సృష్టించింది. కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో కూడా రికార్డ్ నెలకొల్పబోతోంది. విశాఖపట్నంలో 60 రోజులకు ఆరులక్షలరూపాయలు వసూలు

మా మద్రాసు
విలేఖరి

చేసి, తెలంగాణాలో కొన్ని భారీచిత్రాల రాబడిని క్రాస్‌చేసింది. దాదాపు 16 కేంద్రాలలో వందరోజులు పూర్తిచేసుకోబోతుందీచిత్రం. ఈ అనూహ్యమైన విజయానికి కారణమేమిటి? వినూత్నమైన కథాంశం, వైవిధ్యమున్న కథనం, కేవలం ప్రేక్షకులను రంజింపజేసే ఉద్దేశ్యంతో నే తయారుచేయబడింది చిత్రం.

అలాగే "అనురాగబంధం" చిత్రంలో జయసుధ, వనిత తప్ప పెద్ద ఆర్టిస్టు లెవరూలేరు. శృంగార నృత్యాలుగాని, అనవసరమైన ఫైటింగ్ సన్నివేశాలు గాని ఎక్కడాలేవు. కేవలం మూడు పాత్రలచర్య మానసిక సంఘర్షణ ప్రధానంగా నడిచినకథ ప్రేక్షకులను కొంచెమైనా ఆలోచింపజేసే చిత్రాలే అన్ని వర్గాల ఆదరణ పొందుతాయని నిరూపించిందీ చిత్రం.

సిల్క్‌స్మిత, జయమాలిని, జ్యోతిలక్ష్మి, అనూరాధలు తొడలు ప్రదర్శించి కూడా మట్టికొట్టుకుపోయిన చిత్రాలు ఎన్నోవున్నాయి. కాని ఒంటికాలి సుధ నటించిన 'మయూరి' చిత్రాన్ని ఆబాలగోపాలం ఒకటికి రెండుసార్లు చూశారు. ఇటీవలే ఈ చిత్రం శతదినోత్సవం జరుపుకుందికూడా. నిర్మాత రామోజీరావుకు డబ్బుతోపాటు సినిమా నిర్మాతగా మంచి ఖ్యాతికూడా తెచ్చిపెట్టింది. ఇది కూడా తక్కువ బడ్జెట్‌తో తీసిన చిత్రం. ఇది సుధ వాస్తవగాథ తెలుసు అనుగుణంగా చక్కగా మలిచారు. వికలాంగులకు ఆత్మస్థైర్యాన్ని ప్రబోధిస్తుందీ చిత్రం. ఈ చిత్రానికి కేంద్ర ప్రభుత్వ అవార్డు వచ్చినా మనం ఆశ్చర్యపోనక్కర్లేదు.

పై విషయాలను దృష్టిలో పెట్టుకొని ఇతర నిర్మాతలు కాస్త ఆగి, ఆలోచించాలి. వరసగొత్తిపాటు రాగడంకన్నా విలువలు పెంచుకోవడం మేలనే ఆర్టిస్టిక్ దృష్టిని పెంచుకోవాలి. హడావిడి పడకుండా చక్కని కథను తయారుచేసుకుని, దాని చిత్రనిర్మాణం సాగిస్తేనే తెలుగు చిత్రపరిశ్రమ మునుపటివలె పుంజుకోవచ్చు.

శోభన్‌బాబు రిటైరౌతాడా?

శోభన్‌బాబు ప్రశాంతతను కోరుకుంటాడెప్పుడూ. వచ్చిన ప్రతిచిత్రాన్ని ఒప్పుకొని, రాత్రింబవళ్లు పనిచేసి ఆరోగ్యం పాడుచేసుకొనే వ్యక్తికాదు; సంపాదించినదానితో సంతృప్తిపడే మనిషి. అందుకే తన 50 ఏట రిటైర్ అయిపోతానని ప్రకటించాడు. ఆయన రిటైర్ అయిపోతానంటేమాత్రం ఆయన్ని అభిమానించే ప్రేక్షకులూ నమ్ముకున్న నిర్మాతలు అంగీకరించొద్దూ? గతంలో ఇలా ఎందరు ప్రకటించలేదు గనుక? చక్కని కథ, అందులో తనపాత్ర బాగుంటేగాని శోభన్‌బాబు ఒప్పుకోడు. అందుకే ఆయన చిత్రాల విడుదలకోసం ఎంతో ఆత్రుతతో ఎదురుచూస్తుంటారు ఆయన అభిమానులు. ఒక్కోసారి ఆయన చిత్రాలు కూడా తన్నుకుంటుంటాయి. ఆ తప్పు ఆయనదికాదు.

హైదరాబాద్‌కు తెలుగు సినిమారంగం తరలుతుందా?

ఇది శేషప్రశ్న. ఈ ప్రయత్నం ఒకప్పుడు చెన్నారెడ్డిగారు మా రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పట్నుంచి జరుగుతోంది. ప్రస్తుత ముఖ్యమంత్రికి చిరకాలంగా సినిమా రంగంతో సంబంధం ఉంది. మద్రాసులోని తెలుగు నిర్మాతలు, నటీనటులు సాంకేతిక నిపుణులు- అందరూ హైదరాబాద్‌కు తరలిరావాలంటే ఏమేంచేయాలో ఆయనకి తెలియనిదికాదు, కాని ఎందుకీజాప్యం? స్థలా

సినిమా వార్తలు

లిస్తేగాని ఇళ్ళు కట్టుకోలేనివాళ్ళకు కాకుండా ఉన్నవాళ్ళకే ఫిలింనగర్‌లో ఇళ్ళస్థలాలిచ్చి ప్రోత్సహించడంవల్ల ప్రయోజనమేమిటి? రాష్ట్ర చలనచిత్రాభివృద్ధి సంస్థను ఏర్పాటుచేసి ఇంతకాలమైనా, అది సాధించిందేమిటి?

పౌరాణిక పాత్రల్లో కృష్ణంరాజు

సాంఘిక, చారిత్రాత్మక, పౌరాణిక- ఏలాంటిపాత్రలకైనా సరిపోతాడు కృష్ణంరాజు. ఎంతటి పాత్రనైనా అవలీలగా ఒప్పించగలడు. "బొబ్బిలి బ్రహ్మన్న" చిత్రం తర్వాత అంతకన్నా మహోన్నతమైన చిత్రాన్ని తమ గోపీకృష్ణామూవీస్ పతాకంపై తీయాలని ఆయన, ఆయన తమ్ముడు నిర్మాత యు. సూర్యనారాయణరాజు తపన. ముందుగా "సీతార్జున" చిత్రాన్ని తీస్తారు. దీనికి కొండవీటి వెంకటకవి రచన సాగిస్తున్నారు. ఆ తర్వాత "బ్రహ్మర్షి విశ్వామిత్ర" చిత్రం తీస్తారు. మన ప్రేక్షకులు పౌరాణిక చిత్రాలు చూసి చాలాకాలమైంది.

సుమన్‌కు ఏడాది శిక్ష

దొరికితేనే దొంగ. సినిమా పరిశ్రమలో ఎన్ని అక్రమాలు, అన్యాయాలు జరగడంలేదు? అందరూ దొరికిపోతున్నారా? కర్మకొద్దీ సుమన్ పట్టుబడి

—కొతవ 8వ పేజీలో



రాధ అందాలు జుర్రుకోను 'పులి'లా పైనబడుతున్న చిరంజీవి

మద్రాసుకు ఎగబడుతున్న 'నల్ల' ధనికులు!

'పల్నాటి సింహం' చిత్రంలో కొన్ని లొసుగులు, లోపాలు ఉండవచ్చు. కానీ ఈమధ్య విడుదలైన హీరో కృష్ణ చిత్రాలలో కాస్త వెరైటీఉన్నదవ్వటంతో మొత్తం మీద ప్రజల్ని ఒకవిధంగా ఆకట్టుకుంది. మల్లెమాల సుందరరామిరెడ్డి ఉన్నతమైన ఆశయాలు, ఉత్తమాభిరుచి గల నిర్మాత. సహజకవి. చిత్రపరిశ్రమలో అందరికీ తలలో నాలుకలా మసలుకుంటూ, అనవతమొప్పినవ్వుతు అనుకునే హృదయుడు. అందుకే ఆయన చిత్రం ఆశించినంతకన్నా బాగా ఆడుతున్నందుకు ఆనందిస్తున్నవారు లేకపోలేదు. జిల్లాలవారీగా కొనుక్కున్నవాళ్లు కూడా సంతోషంగానే ఉన్నారు.

ఈ భారీచిత్రం కాస్తోకూస్తో విజయవంతమయ్యేసరికి కొందరు కొత్త నిర్మాతలు, కొత్త కొనుగోలుదార్లు ఆకర్షితులవుతున్నారు. గ్లామర్ ఉన్న పరిశ్రమ త్వరితగతిన డబ్బు సంపాదించవచ్చునే ఆశ....చట్టవ్యాపారం చేసేవాళ్ళు, సారా కాంట్రాక్టర్లు, నల్లధనాన్ని మూటగట్టుకుని మద్రాసుకువచ్చి, ఓ పట్టుపట్టదామా అనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇలాంటివాళ్ళకోసం కోసుతలుపు తెరుచుకుని ఎదురుచూస్తుంటారు మద్రాసులో కొందరు ఆసాములు. వాళ్ళవలలో పడ్డారంటే ఇక అంతే సంగతులు. ఆ ఆసాములు ఇద్దే ఒక డైరెక్టర్‌ను బుక్ చేయించేస్తారు ముందు. ఆతర్వాత ఆ డైరెక్టర్ల ఇష్టసర్థ ఆర్టిస్టులను బుక్ చేయించేస్తారు హడావిడిగా. ఎంత లేటయితే అంత లేటవ్వు. అప్పటికి కథ ఉండదు రేఖా మాత్రంగా ఏదో అనుకుని. ముందు పాటలు రికార్డ్ చేసేస్తారు;

—కొతవ 8వ పేజీలో

ఏలూరు అ. జిల్లా కోర్టులో
O. P. 107 of 1985

కూనవరాజు సీతారామరాజు - పిటిషనర్

పై O. P. లోని మైనర్లు అయిన కూనవరాజు (1) నాగవెంకటరమాదేవి, (2) యీ నాగవెంకట శారదాదేవిగార్ల రాబోవు భూమిని గవర్నమెంటు బ్యాంకులో తనఖాపెట్టి సొమ్ము తీసుకొని "హైదరాబాద్‌లోని రామరాజు హౌసింగ్ ప్రాజెక్టు" Invest చేయుటకు పిటీషనరు పర్మిషను ఇప్పించమని కోరుచూ పై O. P ని పిటిషనరు దాఖలు చేసినారు. అందుకు ఆక్షేపణలున్నవారు పైకోర్టులో 1-8-85 తేది ఉదయం 11 గంటలకు హాజరై తెలుపుకొనవలెను.

-వి. విశ్వనాధరాజు
పిటిషనరు అడ్వకేటు

తిరుపతి ప్రి॥ డి॥ ము॥ కోర్టులో
E. P. No. 249/1983
O. S. No. 139/1979

యం. సిద్ధునాయుడు - వాది/D.Hr.
సి. క్రిష్ణయ్య - ప్రతివాది/J.Dr.

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునదేమనగా పై కవిన దావా డిక్రీ బాకీ వసూలు నిమిత్తం పై కవిన ప్రతివాదియొక్క క్రిందకవిన షెడ్యూలు దాఖలా భూమును 17.7.85 తేదిన పగలు 11 గంటలమొదలు 5 గంటలలోగా పై కోర్టులో బహిరంగముగా వేలం వేయబడును. పాటదారులు కోర్టుకు హాజరై పాటకొనవచ్చును.

- షెడ్యూలు -

చిత్తూరుజిల్లా పాకాల మండలము నెం. 80 గోర్పాడు గ్రామం రెవిన్యూ దాఖలా పుంజ సర్వే నెం. 1220/7 విస్తీర్ణం ఎ. 2 30 సెం. భూమి పూరా

E.C. చంద్రగిరి తాలూకా భూమి తనఖా బ్యాంకులో బాకీ రూ. 5000/-లు లోబడి

D.Hr. మతింపు రూ. 2800/-
Amin మతింపు రూ. 28000/-
వేలం తేది 17-7-85

K. PARTHA SARATHY
Advocate for D.Hr.

శివారెడ్డి పద్యాలు

అయ్యో రామచంద్ర!

అయ్యో రామచంద్ర అనాథయానమ్ము
బద్దలైంది మార్గమధ్యమందు
పందలాది మృత్యువాత
సముద్రముపాలు
అకటా, బత్తె మైపోయాయి!

ఎక్కడోరా వారిదేవూరా ఏవల్లా
తప్పుగూలినారు తూనకురులా
మాటపలుకులేదు మటుమాయమైయ్యాక
శాలగర్భమందు కలిసినారు!

తాళ్ళవచ్చి నిన్ను బ్రతికించగారేదు,
బిడ్డలొచ్చి యమునికడ్డునడరు
బూటకమ్ము నీకు బంధుజనంబేర
ఎవరికెవరు నీకా ఎవరురారు!

ఎక్కడుం-చొచ్చావురా
ఎక్కడకెళ్ళాడ చివరకేమొతావా
వాళ్ళాతికేమీనాళ్ళము
చిక్కడు యీ అంతు
అతివిచిత్రము తంతూ!

చిన్న పెద్దవాళ్ళే వున్నోడులేనోడు
వాళ్ళే వృద్ధులాళ్ళే యువకులాళ్ళే
పేదజెల్లమొకటె వీడేన యమునిడంపె
పట్టువిడుపులేని పచ్చిగూండ!

విమతికెక్కినోడు విజ్ఞానశాస్త్రంలో
సాటిలేని మేటి వన్యసాచి
బిట్ట నాయుడమ్మ దివిచేరుకున్నాడు
యింతలోనె ఆంధ్రకెంతలోటు!

మత్తుమందుదింపె నేరస్తె విరుపుంది
రైలు ప్రక్రియందరికె తప్పదాన్ని
తోటపోతవారి, త్రైలారు మెల్లొచ్చు
ఏర్పాటుల్లా మనము ఎక్కిపోతె!

మా అబ్బాయి పెళ్ళి

ఆంధ్రరోన కవికి యైనోళ్ళు పొయినోళ్ళ
బంధుకోటి పెద్దబలగముంది
పెద్దలందరు కొన్ని పెళ్ళిగ్గరానేల
అనక టుపెళ్ళి! హాజరేం!

దాగిందివుందా? చికిమ ప్రైయింద
పొద్దేలు
కుర్మవుందా? షిష్ట, గ్రుడ్డువుందా?
కాపిసీళ్ళకొరకు కాకల్లొవస్తార
అకియర్ను కాదు రాబసాటి!

వెంగ్లరావు

ఆంధ్రకాంగిరేసు అధినేత ప్రకెడెటు
వెంగ్లరావువస్తె విజయంబేస్తె
మైయ్యకాంగిరేసు అధినత్యముక్రింద
ఎంత పెద్దసభ, టౌనుహాల్లో!

సాగనంపుతారు పత్కాతమొనరించు
వేలు బన్నుజేసి విందుపెట్టి,
యింటనైట కాంగి ఏకమౌతుందన్న
నమ్మకమ్ము నాలొ నాకులేదు

కాంగి యిప్పుడిన్నె కలమేలుకుంటుంది
ఏకమౌతవుంది; యింకజూడ
ఎన్నికల్లో లేవు యెగిరిగ తేస్తారు
తామరాను దిగరు తంగంలోకి!

సహస్రమాసోపజీవి

చదువుసాముగద్దు, సాకవ్వతంబంటె
అమితముద్దు, కలకు హద్దునద్దు
దానధర్మములకు, ధర్మక్షేత్రంరెడ్డి
కొన్నిజెన్న నెక్కు కొతపనకవ!

తిరుమల

(4వ పేజి తరువాయి)

కుంటున్నారట. ప్రతిఘటించిన్నవారిని పోలీసులతో క్రూరంగాహింసిస్తున్నారట. అలాగే, కిటికీలవిరగ్గొట్టిపోతున్నారట.

ఈ స్వాధీనం కార్యక్రమంకోసం ప్రత్యేకంగా ఒక జాయింట్ కలెక్టరు తాసిల్దార్లు ఇద్దరు, ఇతర సిబ్బంది నియామకంకూడా జరిగింది.

ఈవిషయమై స్థానికులు కోర్టును కూడా ఆశ్రయించారుకాని. ఫలితం కల్పించలేదట, ప్రభుత్వంలో తమమాట విన్పించుకునేవారేలేరని వీరుచెప్తున్నారు. పోలీసులు పూర్తిగా దేవస్థానానికి స్వాధీనమై స్థానికులకు రక్షణ కల్పించడం లేదట.

గదిలో పెట్టికొట్టినపిల్లిసామెతగా తమ పరిస్థితి తయారుకావడంతో, వీరందరూ, కలసి 'ప్రజాకమిటీ' పేరిట ఒకసంస్థను స్థాపించుకున్నారు. కొండపైనవుండే వివిధ వృత్తులకు సంబంధించిన పెద్దలందరూ దీనికి నాయకులే, రాజకీయ రహితమైనదికూడా.

మొన్న 29 తేది సాయంత్రం ప్రజాకమిటీ కొండపైన బహిరంగసభ పెట్టింది. దేవస్థానం అధికారులపైన, ప్రభుత్వంపైన వీరిలో వుండే ఆక్రోశం, ఆవేదన వరదలాగా దూకింది ఆసభలో. ఆ ఆవేశంలోనే ఈ మహాంతికతలు విద్యార్థులుకూడా చేరారు, సభలోని చేలాది జనం అంగీకారం తెల్పారు. దీనికి అధికారులనుంచి ఎటువంటి ప్రతిస్పందనా లేదట.

తిరుమలగిరివాసుల ఆవేదనకి అర్థం వుంది. వారికోర్కెలు న్యాయసమ్మతమైనవి. కొండపైనుంచి స్థానికులను తరిమివేయగలరు కాని, దేవాలయంలో రాత్రింబవళ్ళు పనిచేసే అర్చకులు, ఇతర సిబ్బంది అక్కడే నివసించడం తప్పనిసరి. అప్పుడు దేవాలయ పవిత్రతకు భంగం కలగదా అన్నది ప్రశ్న! మతపరమైన పవిత్రత నిర్బంధాలతోరాదు; మానసిక పరివర్తన కావాలి. అంతర్గతంగా పరిశుద్ధులై లేనప్పుడు, చట్టాలు, శాసనాలు మనిషిని మార్చలేవు. స్థానికులు తప్పులు చేసే అవకాశం వుందని తరిమివేస్తారు. వచ్చే యాత్రికులు పరమ పవిత్రంగా వ్యవహరిస్తారని హామీవుందా?

ప్రభుత్వము, దేవాలయ అధికారులు కూడా ఆదర్శాలు, కలల ప్రపంచంలో విహరించకుండా, వాస్తవికదృక్పథంతో వ్యవహరించడం మంచిది. దేవాలయానికి ఎంతదూరంలో వీలైతే అంత దూరంగా స్థానికులకు వసతి కల్పించడం సబబు.

స్థానికులుకూడా తమ సమస్య పరిష్కారానికి మహాంతికతల మార్గోపాయం అనుకోవడం దురదృష్టకరం, అవివేకం. అన్యాయం జరిగితే ప్రతిఘటించాలి; ఉద్యమించవలసి ప్రభుత్వం కళ్ళు తెరిపించాలి. చెరువుమీద అలిగితే నష్టంఎవరికి?

ఈసమస్య రాజకీయంగా కాకుండా, తిరుమలేశుని సన్నిధి వివాదాస్పదం కాకుండా రాష్ట్రంలోని ప్రముఖ మఠాధిపతులు, ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని, సామరస్యంగా పరిష్కరించుకోవడం అవసరం. లేకుంటే కోట్లాది హిందువుల హృదయాలు గాయపడతాయి.

సినిమా వార్తలు

(7వ పేజి తరువాయి)

పోయాడంటే, బ్లూ ఫిల్ముంలతో, ఇందుకు సంబంధించిన విద్రోహక దర్శకులతో సంబంధం వుందనే అభియోగంమీద అరెస్టయ్యారు. జూలై 17న న్యాయమూర్తులు పదాశివం, ఎం. ఎన్. రామస్వామి, భాస్కర్ గార్లతో ఏర్పాటుచేయబడిన కమిటీ సుమన్ కేసును పరిశీలించి, అతన్ని సంవత్సరంపాటు నిర్బంధంలో ఉంచవలసిందిగా సూచించింది. సుమన్‌ను విడుదల చేయించడానికి కొందరు నిర్మాతలు ఎంతో ప్రయత్నించారు, ఫలితం లేకపోయింది.

సినీనటి అరెస్టు

కొత్త కామగోలు బాగ్లము, కొత్త నిర్మాతలను మద్రాసుకొని కొందరు అసాములు మధువ మగువలతో ఆకర్షించడం మామూలైపోయింది. సినిమా రంగంలోని మధువు మగువలంటే అదో షోకు! ఈ షోకుగల నిర్మాతతో ఉన్న నటిని ఇటీవల మద్రాసులో పోలీసులు అరెస్టు చేశారు. 200 రూపాయలు అపరాధం విధించారు మేజిస్ట్రేటు.

సింగీతం సంగీతం

తెలుగు దర్శకులలో ఒక విలక్షణత కల్గినవాడు సింగీతం శ్రీనివాసరావు. బాపు చిత్రాలవలె ఆయన చిత్రాలలోనూ ఒక ప్రత్యేకతై లికవ్వడుతుంది. అయితే ఎందువల్లో శ్రీనివాసరావు తెలుగుకంటే కన్నడపరిశ్రమలోనే ఎక్కువగా లీనమైపోయాడు.

ఆయన కన్నడంలో కొత్తగా దర్శకత్వం వహిస్తున్న ఒకచిత్రానికి సంగీత దర్శకత్వం కూడా నెరుపుతున్నాడట.

నిర్మాతగా మారిన దర్శకుడు

కమర్షియల్ చిత్రదర్శకత్వంలో కొంత కళాత్మకతనుకూడా రంగరించే దర్శకుడు, కె. వాసు నిర్మాతగామారాడు. ఆయన తండ్రి, దర్శకుడు ప్రత్యగాత్మ పహకారంతో రూపొందించిన కథను, చిత్రంగా మలుస్తున్నారట. నటీనటుల ఎంపిక ఇంకా జరగలేదు.

ధర్మయుద్ధం

తెలుగు నవలా ప్రపంచంలో విజయ దుందుభి మ్రోగిస్తున్న రచయిత మల్లాది వెంకటకృష్ణమూర్తి నరికొత్త నవల-ధర్మయుద్ధం-తెరకెక్కబోతూంది. చిన్ననాడే తల్లిదండ్రులను కోల్పోయి, అనాథగా పెరిగి, తమ కుటుంబపతనానికి కారకులైన పలుగురు దుర్మార్గులను హతం చేసే ఒకయువకుడిగాధ కుదరక, న్యాయశాస్త్రప్రకారం, చట్టపరిధిలోనే ఆయువకుడు తన పగనెరవేర్చుకోవడం ఇందులోని ప్రత్యేకత.

రామచందర్ హీరోగా నిర్మితమౌతున్న ఈ చిత్రానికి కొత్తదర్శకుడు నందకుమార్ దర్శకత్వం వహించబో తున్నారు. నిర్మాతలు వెంకట్, టి. వి. సుబ్రహ్మణ్యరెడ్డి, ఎం. ప్రదీప్‌కుమార్.

నల్ల ధనికులు

(7వ పేజి తరువాయి)

ఆ తర్వాత ఏ విజయాగార్డెన్‌లోనో, ఊటీలోనో ఆ పాటను చిత్రీకరించేస్తారు. ఇక, అప్పుడు కథ గురించి ఆలోచిస్తారు, కొన్ని వన్నివేశాలకు తమిళ చిత్రాలనుంచి, మరి కొన్నింటిని హిందీ చిత్రాలనుంచి ఇలా అన్నీ కలిపి అర్థం పర్థంలేని సినిమాలు తీసేస్తారు.

కొత్తగావచ్చేకామగోలుదార్లకు ఏదో సినిమా రావాలి. కొన్ని సెక్సీ డాన్సులు, ఫైట్లు ఉంటే పిక్చర్ తప్పకుండా ఆడిపోతుందని వీళ్ళ నమ్మకం. ఏదో ఒక సినిమాను రేటు ఎంత ఎక్కువగాచెప్పినా కొన్ని దబ్బులను తిరుపతి వేంకటేశ్వర స్వామి ఆలయంలో అర్పన చేయించి మరీ థియేటర్లకు పంపిస్తారు. ఆ తర్వాత ఇంతే సంగతులు.

సినిమారంగంమీద మోజువున్న ఇలాంటి నల్లధనికులు లేకపోతే మద్రాసులో సినిమాజీవులు బతికేదెలా?

చెయ్యికాల్చుకున్నవాళ్ళను చూసైనా బుద్ధి తెచ్చుకోని వాళ్ళకు - వాళ్ళవద్ద మూలుగుతున్న నల్లధనం గోవిందాకాక తప్పదు ఎప్పటికైనా.

ఇలాంటి పరిస్థితిలో తెలుగు చిత్రాలలో క్వాలిటీ ఉండడం లేదంటే. ఎలా వస్తుంది మరి?

పునర్వసు కార్తె

19-7-85 తేది శుక్రవారం రాత్రి 11-41 గంటల వరకు పునర్వసు కార్తె వుండును;

జూలై తిథులు

6	శని	చవితి	ప. 2-20	గం. వ.
7	ఆది	పంచమి	ప. 2-54	గం. వ.
8	సోమ	షష్ఠి	ప. 3-53	గం. వ.
9	మంగళ	సప్తమి	సా. 5-07	గం. వ.
10	బుధ	అష్టమి	రా. 7-04	గం. వ.
11	గురు	నవమి	రా. 9-00	గం. వ.
12	శుక్ర	దశమి	రా. 11-06	గం. వ.

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి.

గూడూరు పౌరులకు ఇంటి పన్ను పోటు!

గుర్రం గుడ్డిదైనా దాణాకు తక్కువ కాదన్నట్లుంది గూడూరు మునిసిపాలిటీ తీరు. మునిసిపల్ అధికారుల అలసత్వం, నిర్లక్ష్యం కారణంగా పారిశుద్ధ్యం లోపించి, గూడూరు ఎప్పుడూ గబ్బూరుగా పేరుపడింది. వీధులు చిమ్మరు, కాలువలు శుభ్రంచేయరు, కాలిపోయిన వీధిలైట్లు వెలిగించరు; మంచినీళ్లు సరైన సమయంలో రావు.... ఒక్కమాటలో చెప్పాలంటే పౌరసౌకర్యాల కల్పనలో ఏ ఒక్కటీ సక్రమంగా నెరవేర్చరు; కానీ పన్నులు వసూలు చేయటానికి మాత్రం ముందుంటారు.

రెండు దశాబ్దాలుగా గూడూరులో ఆస్తిపన్ను, ఇంటిపన్ను రివిజన్ జరగలేదు. ఇప్పుడు ఉన్నట్లుండి నిద్రమేల్కొని ఒక్కసారిగా వాటిని గింతలు మంచి 10 రెట్లు వరకు పెంచివేశారు. పన్నులు పెంచకూడదని ఎవరూ అనరు కాని, ఒక్కసారిగా ఇంతింత వడ్డించే సరికి పౌరులలో ఆందోళన పెరిగిపోయింది.

పన్నుపోటు తగ్గించుకోడానికి గూడూరు టాక్స్‌పేయర్స్ అసోసియేషన్ ఒకటి ఏర్పాటైంది. అధ్యక్షుడుగా శ్రీ అల్లూరు ఆదిశేషారెడ్డి, ఉపాధ్యక్షుడుగా శ్రీ ఎన్. ఎస్. రెడ్డి, కార్యదర్శిగా

జిల్లావార్తలు

శ్రీ ఎస్. వి. సుబ్రహ్మణ్యం, కోశాధికారిగా శ్రీ కొల్ల రామయ్య రెడ్డి ఎన్నికైనారు.

వెంటనే వీరు ఒక ప్రతినిధివర్గం రెవిన్యూ మంత్రిద్వారా, ప్రభుత్వానికి పరిస్థితి మొరపెట్టుకున్నారు. దానిపై ప్రభుత్వంనుంచి ఒక వివరణ పంపుతూ గూడూరు పౌరుల అభిప్రాయాన్ని సేకరించమని వెళ్ళారు. ఏ నిర్ణయం చెప్ప డానికి మూడు నెలలు పడుతుందట.

గూడూరు మునిసిపల్ అధికారులు అధికారులు ఆ నిర్ణయం బయటపడే వరకు విలాస్తారా లేక, ఈలోగా పన్నుల వసూలు మొదలుపెడ్తారా అన్న విషయం ఇంకా తేలలేదు. మంత్రిగారు అన్యాయం జరగదని అభయహస్తమిచ్చారు కాబట్టి, న్యాయం జరగగలదని పౌరులు ఆశిస్తున్నారు.

కావలి విద్యార్థినికి రాష్ట్రంలో తృతీయశ్రేణి

కావలి సెయింట్ అన్స్ స్కూలులో ప్రైవేటు విద్యార్థినిగా చదివి, 10 వ తరగతి పరీక్షలు వ్రాసిన కుమారి పి. కవిత (14) రాష్ట్రంలో బాలికలలో తృతీయ శ్రేణి సాధించింది. ఆమెకు 10 వ తరగతిలో 600 మార్కులకుగాను 580 వచ్చాయి.

కవిత తల్లిదండ్రులు- కృష్ణమూర్తి, కాంతకుమారి- ఇద్దరూ డాక్టర్లే. ఈ వరీ కల్లోనే కాదు, ఆ విద్యార్థిని వక్తృత్వం వంటి విద్యలలోకూడా రాష్ట్ర బహుమతులు అందుకున్నది. భరతనాట్యంలో మంచి ప్రావీణ్యం వుంది. హిందీలో ప్రవీణ కూడా పాస.



ప్రతిభావంతురాలైన ఈ విద్యార్థినికి మా శుభాశీస్సులు.

జనవాణి
(8వ పేజీ తరువాయి)

వీరినేమీ చేయలేకున్నాయి.

ప్రభుత్వం దొంగ పన్నల రద్దువంటి నిర్ణయం చేసేకంటే, తమ అనుమతి, గుర్తింపులేని స్కూళ్ళన్నింటినీ నిషేధించడం అవసరం. అటువంటి కఠిన చర్యలు తీసుకోవడమే పుట్టగొడుగులవంటి ఇంగ్లీషు బడులపై ఎవరికీ ఆజమాయిషీ వుండదు; కాసనాలా వ్యర్థమే.

వెల్లూరు - ఆర్. వి. రామచంద్రరావు

నెల్లూరులో నీటి కటకట

నెల్లూరు టౌనుకు ఈ ఏడాది ఎదురైనంత నీటి ఎద్దడి, ఇటీవలి కాలంలో ఎప్పుడూలేదు. ఎండలు మిడిసిపాటిన మే మాసంలో కొళాయిలు ఎండిపోకపోవడంతో, వంకృప్తి పడిన పౌరులకు జూన్ నెల వరకాన్ని చవి చూపించింది.

మునిసిపల్ పరిపాలన ఒక్కసారి పనికిరాకుండాపోయినట్లు, టౌనంతా ఒకే తరహైన నీటి కటకట ఏర్పడడం విచిత్రంగా వుంది. చరిత్రలో ఎప్పుడూలేని విధంగా కాపువీధి, తిప్పరాజువారి వీధి వంటి నదిమి ప్రాంతాలకూడా నీళ్ళకు అలమటించిపోయాయి.

మునిసిపల్ అధికారులకు ఏమాత్రం ముందు చూపు లేనందువల్లే ఈ అస్తవ్యస్త పరిస్థితి ఏర్పడిందని అనుకోవలసి వస్తూంది. మన నీటిపథకాలన్నీ టౌను జనాభా లక్షలలో వున్న రోజుల్లో దిద్దుబాటు చేసినవి. ఇప్పుడు జిల్లా మూడింతలైంది. అందుకనుగుణంగా వున్నవనరులను పూర్తిగా వినియోగించుకునేందుకు ప్రయత్నమే జరగడంలేదు. పెన్నలో నీళ్లున్నరోజుల్లో, కొల్లగా కొళాయిలు వదిలేశారు. హఠాత్తుగా అవి ఎండిపోయే సరికి తెల్లముఖం పెట్టారు. కొంచెం ముందుచూపుతో, మొదటినుంచీ నిర్ణీత వేళల్లో, పరిమితంగా నీళ్ళు వదిలివుంటే ఈ యిక్కట్లు వచ్చేవికావు.

ఇప్పటికైనా అధికారులు మనకున్న వనరులు, అవసరాలను సమగ్రంగా అధ్యయనంచేసి, అనుభవజ్ఞులసహాయంతో నీటిపంపకాన్ని పునర్వ్యవస్థీకరించకుంటే, ఎన్ని కొత్త పథకాలు కట్టినా మన గతి ఇంతే!

నెల్లూరు -ఎం. ఆంజనేయరెడ్డి

కరెంటులేక వెయ్యెకరాల పంట గోవిందా!

ఆత్మకూరు తాలూకా మండలాలలో వ్యవసాయ మోటార్లకు కరెంటు కనెక్షన్ ఇవ్వక దాదాపు వెయ్యి ఎకరాల మాగాణి పోతున్నాయి. వర్షంలేక పంట చేతికి రాకున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వ్యవసాయ బావులన్నింటికీ రైతులు మోటర్లు తెచ్చి బిగించుకున్నారట. అప్పటి నుంచి ఆత్మకూరు సహాయక విద్యుత్ ఇంజనీరు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారట. ఈ తిరుగుడులో ఏడునెలలు గడచిపోయాయి. పెట్టుకున్న తోటపైర్లన్నీ విలవిలా ఎండిపోయాయి. అయినా కరెంటు మాత్రం రాలేదు, ఇప్పట్లోవస్తుం దన్న ఆశకూడాలేదు అని గోడుమంటున్నారాయన.

విద్యుత్ సప్లై మేనేజింగ్ డైరెక్టరుని అడిగితే బోర్డు మీటింగ్ లో మంజూరైంది. కలెక్టరమ్మ ఉత్తర్వులివ్వనిదే తాము విద్యుత్ ఇయ్యలేమని చెప్పి చేతులెత్తేశాడట. ఎమ్మెల్యే

ఆత్మకూరు న్యూస్

గారి కలెక్టరమ్మకి విన్నవించినా ఫలితంలేదు.

ఆత్మకూరు విద్యుత్ సంస్థను వెంటనే దించి ప్రతిరైతు గోడు ఆలకించవలసిన సంస్థ అధికారులు పరిశీలించుకోవడం మంచిది.

● ● ●

ఆత్మకూరుటౌనులో అక్రమ ఇండ్లు కొంగింపుకు పంచాయితీ శ్రీకారం చుట్టింది. అప్పుడే, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళే రోడ్డుల్లో ఈ ఆక్రమణల కార్యం ఎక్కువగావుంది. రెండువైపులా ఇండ్లు, చిన్న అంగళ్ళు ఏర్పడి రోడ్డును వగానికి కుదించివేశాయి. ఎదురెదురుగా బండ్లు ఒక్కసారివస్తే ఇరకాటం.

పంచాయితీ సిబ్బంది ఇండ్ల కొలతలుతీసి, వారికి నోటీసులు ఇస్తామంటున్నారు. అయితే అక్రమ్యాన్నాయ స్థలమేకో పకడ్బందీగా పెట్టారు. తీరా ఇండ్లను లేపినతర్వాత, వారికి కొత్తస్థలం చూపించే గొడవేగే ప్రమాదముంది. అటువంటి ఆలజడిలేకుండా చూడాలని ఇండ్ల యజమానులు పంచాయితీని కోరుతున్నారు.

కొండయ్య రాజకీయ వైరాగ్యం!

శ్మశానవైరాగ్యం, ప్రసూతివైరాగ్యం వలె, రాజకీయ నాయకులకు ఎన్నికల వైరాగ్యం ఏర్పడేటట్లుంది. మాజీమంత్రి శ్రీ బీవీ కొండయ్యచౌదరిగారు ఇంకా ఈ వైరాగ్యమంచి బయటపడలేక పోతున్నారు.

అసెంబ్లీ ఎన్నికలలో టిక్కెట్ రాలేదనే విరక్తితో కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేసిన ఆయన ఇంకా ఏ పార్టీలో చేరలేదు. అన్నీ అన్నిగానే వున్నాయి. ఏందులోచేరి ఏమిలాభం అంటున్నారాయన. అయితే రాజీనామాచేసి బయట పడిపోయినా, ఆయనకు కాంగ్రెస్‌పై శ్రద్ధ తగ్గలేదు. ఈ మధ్య ఒకరోజు పత్రికలవారిని పిల్చి ఏమిచేస్తే కాంగ్రెసు బాగుపడుతుంది అన్న అంశంపై సుదీర్ఘంగా వివరణ చెప్పారు.

రాష్ట్రంలో రాజశేఖరరెడ్డిని జిల్లాలో పులి వెంకటరెడ్డిని పార్టీనుంచి బయటకు పంపితే, కాంగ్రెస్ బాగుపడుతుందన్నారాయన. తనకు టికెట్ రాకుండాచేయడంలో వీరిద్దరి హస్తం వుందని ఆయన అంతరార్థంకాబోలు.

పార్టీకోసం పనిచేసేవారినికాకుండా కులం, వర్గంప్రాతిపదిక నాయకులు పార్టీ పత్యులను ఆదరించడంవల్లనే కాంగ్రెసు దెబ్బతిన్నదని. రాష్ట్రంలో, జిల్లాలో కాంగ్రెసుబలం ఏమాత్రం తగ్గలేదని, అనైక్యత, కులతత్వ వివక్షలు తొలగిస్తే మళ్ళీ కాంగ్రెసు పుంజుకుంటుందని ఆయనఅన్నారు.

● ● ●

తెలుగుగంగ పథకంక్రింద మద్రా

కందుకూరు వార్తలు

సుకు రాయలసీమకు తరలిపోయే కృష్ణా జలాలలో ప్రకాశంజిల్లా మెట్టప్రాంతాలకుకూడా వాటాకావాలని ప్రకాశం జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ వెంగయ్య అడిగారు.

సాగర్ జలాలిస్తామని అప్పుడెప్పుడో చెప్పారు; ఇచ్చినట్లులేరు, కనీసం తెలుగుగంగనైనా మళ్ళించండి అన్నారాయన ఇటీవలజరిగిన కౌంటిసిపమితి సమావేశంలో ఆయన ప్రసంగించారు.

ప్రకాశంజిల్లా ఏర్పాటు సమయంలో, పెదకబడ్డ ప్రాంతాలు అధికంగా వున్నాయి, కాబట్టి ప్రత్యేకనిధులిస్తామని నాయకులు మాట ఇచ్చారని, కానీ అది వట్టిమాటగానే మిగిలిపోయిందని, పలితంగా జిల్లాలో మంచినీళ్ళు, కరెంటు, పాఠశాల భవనాలు.... ఇట్లా ప్రతిది సమస్యగానే వుందని ఆవేదన వ్యక్తం చేశారు.

మేము-మీరు
(2 వ పేజీ తరువాయి)

ప్రమాదం ఏర్పడుతుంది.

ప్రైవేటు ఎగుమతిదారులకు అప్పచెబితే, ధరలు పడిపోయి, దోపిడీవిధానం అమలులోకి వచ్చి పరిశ్రమ పాడైపోతుంది; పూర్తిగా మిల్లోళ్లకు స్వాధీనం చేస్తే అతిశాత దుర్వినియోగానికి ఆస్కారం కల్గుతుంది.

పరిశ్రమ తిరిగి ప్రాభవానికి రావాలంటే, మిల్లోవంట్ల రద్దు కావడంకాదు కావలసింది; ప్రభుత్వ ప్రోత్సాహం కావాలి.

గూడూరు —జె. హరిబాబు
కార్యదర్శి
మైకా స్మాల్‌మిల్స్ సంఘం

జమీన్ రైతు చందా
సంవత్సరం చందా రూ. 40-00
అర్ధసంవత్సరం రూ. 20-00

కావలి డి॥ ము॥ కోర్టులో
E. P. No. 3^4 84
O. S No. 22/74

పలిగుంట మాలకొండ రెడ్డి -D.Hr.
శిద్దా మూరవ మస్తానయ్య -J Ds.
శిద్దా మూరవ మస్తానయ్య S/o సుబ్బయ్య రెడ్డి అనువారికి

పిలాయాల E.P. పెహ్యాలు దాఖలా స్తిరాస్తి వేలం కోరి దరఖాస్తు దాఖలు చేసినందుకు మీకు జస్తా టీసు మినిత్తం తేది 8-8-85 వాయిదా వేసినారు కనుక వాయిదారోజు పగలు 11 గంటలకు పై కోర్టులో హాజరై మీరుగల అక్షేపణలు తెలుపుకోవలసినది, లేనియెడల మీపరోక్షమందు తీర్మానించబడును.

—వి. కమలా రెడ్డి
డి హో. అడ్వొకేటు

రాజంపేట సబార్డినేటు జడ్జికోర్టులో
O. S. N. 94/84

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరపున బ్రాంచి మేనేజరు వ్యవసాయ అభివృద్ధి శాఖ. రాజంపేట —వాది

1. పుట్టంరెడ్డి రామిరెడ్డి, తండ్రి రాజారాం రెడ్డి, అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఆఫీసరు, కలకరాపురం. కడప —1 ప్రతివాది
8. పుట్టంరెడ్డి కమలారెడ్డి, తండ్రి దశరథ రామిరెడ్డి, పంటంపల్లె గ్రామం, పంటిమిట్ట మండలం. —8 వ ప్రతివాది

— దావా కమును —

వాది మీపైన దావామొత్తం రాబట్టుకొనుటకై వేసియుండు దావా మీకు హాజరగుటకుగాను తే 18-7-1985 దీకి వాయిదా వేసివున్నారు. మీరు ఆ తేదీన పై కోర్టుకు హాజరయి, అక్షేపణలు తెల్పుకోవలెను లేకున్న పై దావా మీ పరోక్షమున తీర్మానించబడునని తెల్పడమైనది.

—పి. రంగారెడ్డి. వాది అడ్వకేటు

కోవూరు డి॥ ము॥ కోర్టులో
ఇ. పి. నెం. 98/83 ఒ. ఎస్. 400/80

సిండికేట్ బ్యాంకు బుచ్చిరెడ్డిపాలెం —డి హెచ్. ఆర్.
వి. కమలమ్మ వగైరా, —జె. డి. ఆర్.

ఈ క్రింద కనపరిచిన ప్రతివాదుల తాలూకు చెందిన స్థిరాస్తి 5-8-85 తేదిన ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు బహిరంగముగా వేలం వేయబడును. పాటదారులు కోర్టులోహాజరై పాటలుపాడుకోవచ్చును.

-; షెడ్యూలు :-

నె. డి. ఠి. యిలాకా బుచ్చిరెడ్డిపాలెం స. రి. లో చేరిన బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో ప్రతివాదికి హక్కు అను భవముగల స్థిరాస్తి వివరం:

సర్వే నెం. 70/1 విస్తీర్ణం ఎ 4 3/4 సెంట్లు లేక 0-019 హెక్టారులు.

హద్దు ;- [తూ] దొంక [ద] రోడ్డు [ప] పి. కోదండరామరెడ్డి భూమి. [ఉ] మేదర లక్ష్మయ్య స్థలం,

డి. హెచ్. ఆర్. విలువ రూ 2000 లు అమీనా విలువ రూ 8000 లు.

—వి. వి. నరసింహాచార్యులు
అడ్వకేటు,

సుబ్బారెడ్డి అభ్యర్థిత్వానికి అందరూ సుముఖులే అటువంటప్పుడు ఇంతరహస్యతంతు ఎందుకు?

జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష నియామకపు ప్రహసనం జులై 1వ తేది నుండి ఎన్నెన్ని చిత్రలాగా మలుపులు తిరిగి క్లయిమాక్సుకు వచ్చేసరికి ఉస్సూరుమన్నట్లు చప్పగా చల్లగా తేలిపోయింది. పోల్లో నుంచి వచ్చే ప్రతి పేపరూ పెకలించినట్లే, ఆర్-అండ్.బి గెస్ట్‌హౌస్ నుండి దీని మంతా పిలుపుకొలువులేసిన "కాంగ్రెస్ కార్యకర్తలు. అగాధింగవు మౌనంతో బయటపడిపోయింది.

అభ్యర్థి నిర్ణయంవల్ల అసంతృప్తి తోనో, నిరుత్సాహంతోనో ఆ విధమైన నిర్లిప్త, నిరుత్సాహ వాతావరణం ఏర్పడలేదు. ఏళ్ళ పోరాటాలతో, ప్రాంతీయపై మధ్యలో మిగిలిన ఉత్సుకతను కల్గించిన ఈ వ్యవహారం సాయంత్రమయ్యే సరికి ఊరంతా తెలిసిపోయినా కొత్త విషయం లేనట్లు అయిపోయింది.

అన్ని సంవత్సరాలుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని సంగతి అనుకున్నవారు లేరు; 1978-83 మధ్య అధికారంలో ఉంటి వారు కాబట్టి సంస్థ మనుగుడనదిలో యుంది; 1983 తర్వాత చితికిపోయింది కాబట్టి దానివంక చూసినవాడు లేదు. అంగం వెంగళరావుగారు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులై, సంవత్సరం లోపలే రామారావును దించివేస్తానని గర్జిస్తున్నాడు కాబట్టి, అసలు, సంస్థ దూరమై ఇన్నేళ్ళు దాపెమొహం చూసిన పెద్దమనుషులంతో [illegible] ఎందుకైనా మంచిది, వెంగళరావు మాట వాళ్ళద్దికర్ణిదై, రేపు అధికారంలోకి వస్తే అవకాశముంటుందేమో, అన్నదేదూరదంపేరునే అభిప్రాయంతో కొందరు పెద్దెందింది తయారయ్యారు; ఈసారి అధ్యక్ష ఎన్నిక అంత ప్రాధాన్యం సంతరించుకోవడానికి, సంచలనం కలిగించడానికి ఇదే కారణం. కాంగ్రెస్‌లో మామూలుగా ఉండవలసిన [illegible] రూపుమాపికోయిన గ్రూపులు మెముగ్గ పెడుతూ మళ్ళీ పునర్జన్మ ఎత్తాయి.

అసలు సంజీవరెడ్డిగారు పెద్ద అర్భాటమే చేశారు; పెద్ద హడావిడే హంగామే గావించారు; లోకసభ నేగోటు ప్రత్యేకం ప్రారంభించారు. ఇప్పటివరకు జిల్లా కాంగ్రెస్‌లో పున్నాటి జనార్దనరెడ్డి గ్రూపు ఒక్కటే; నెల్లూరులో అధ్యక్ష నియామకానికి అంత ప్రాముఖ్యం జరుగుతున్నా అయన నెల్లూరుకు వచ్చింది 30 తేది మాత్రమే; కాని మొన్న మొన్నటే కాంగ్రెస్‌లోకి పునః పాదంపెట్టిన అసలు సంజీవరెడ్డిగారు మాత్రం ఎన్నోరోజుల ముందునుండి అండర్ గ్రౌండులో ప్రయత్నం ప్రారంభించారని తెలుసు. జూన్ 28, 29 తేదుల నుండి బహిరంగంగా బయలుదేరారు. మోహరింపు ప్రారంభించారు. తాను ఏర్పాటు చేసుకున్న ప్రెస్‌కాన్ఫరెన్సులో కాం. వారు

నెల్లూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు,
కావలి సభ్యులు
కె. వి. సుబ్బారెడ్డి

కొన్నేళ్ళు, దానిని తూటు పొతవడానికి సతకండూడా ఆలోచించానని; వెంగళరావుగారికి తాను టెన్నెల్లో దేశాలయాలు తిరుగుతూ ఏర్పాటు చేశారు; వాటిలో కొలయా[illegible] తేవి, ఉపాహార విందు ల సందర్భాలనే అయన పతకమనేది వ్యంగ్య చెప్పులతో విన్నవారు చెప్పారు.

1వ తేదీ ఉదయం హైదరాబాదు నుండి వచ్చిన వెంగళరావుగారి బృందానికి రైల్వే స్టేషన్‌లో స్వాగతం చెప్పాలి; అక్కడా మూకసమీకరణ స్పష్టంగా కనపడింది. రైలు వచ్చేసరికి పూర్వ దయం నాలుగుకు; సంజీవరెడ్డి ఒకటిరెండు గంటల ముందే అక్కడకు చేరుకున్నట్లున్నారు; రైలు వచ్చేలోగా ఒక్కొక్కరి భుజాన చేయి వేసి ప్లాట్‌ఫారంమీద అటునుండి ఇటు కొంతమంది షికార్ చేయడంలో ఎన్ని సైకిళ్ళు తిరిగి వుంటాయో చెప్పలేము; అయితే అందరినీ పలుకరించారు, అప్పుడు ఎందువల్లనో సంజీవరెడ్డిగారు పెద్దావధ్యానసుగా వుండినాడంటే నమ్మండి. స్టేషన్‌కు చేరిన రెండవవారు బహుశా గుమ్మపాటిగా వుంటాడేమో; జనార్దనరెడ్డి చివరగా వచ్చినట్లున్నారు; కాని వెంగళరావు మెడలో పడిన మొదటి దండ జనార్దనరెడ్డిది, వెంగళరావుగారి కంపార్టుమెంటు వాకిలివరకు, జనార్దనరెడ్డి వున్న చోట జరిగింది; సంజీవరెడ్డి దూరాన్నుండి జనసంద్రాన్ని తోసుకొని వచ్చేసరికి ఆలస్యమైపోయింది. ఎన్.ఎస్.యు.ఐ., యువజనులు; వారి నినాదాలు చెవులు చిల్లుకొట్టాయి; కుర్రాళ్ళుకదా! మొత్తానికి స్టేషన్‌లో జనసందోహం పెద్దదే తొక్కిడి ఎక్కువే.

హోల్డు ఉన్న దైవదర్శనానంతరం 8-30 కి శ్రీ వెంకటకృష్ణానాయుడు జి. కాం. పక్కంగా గెస్ట్‌హౌస్‌లోనే పూర్తి పాతవిందు చేశారు; తొక్కలు వెయ్యికి తక్కువ వుండవు. ఆ తర్వాత మిద్దె మీద ప్రారంభమైంది అసలు కార్యక్రమం: అధ్యక్ష అభ్యర్థి విషయంలో కాంగ్రెస్ వాదుల అభిప్రాయసేకరణ. అది అభిప్రాయసేకరణా లేక అప్పటికే జరిగిన ఒక ప్రహసనమా అనేది మేము చెప్పగలిగే విషయం కాదు. అసలు ఎవరి నుండి అభిప్రాయాలు సేకరించదలంచారు? అటువంటివారి జాబితా ఏమైనా తయారు చేశారా? వారికి ముందుగా తెలియచేశారా? నిర్దిష్ట పద్ధతి లేకుండా సేకరించబడింది కాంగ్రెస్ వాదుల అభిప్రాయాన్ని ప్రతిబింబిస్తుందా?

సహజంగా ఇద్దరు అభ్యర్థులు రంగంలో వుంటారని, వెంగళరావుగారు ఆ ఇద్దరిలో ఒకరిని నిర్ణయించవలసి వుంటుందని వూహించారు, సంజీవరెడ్డి గారే [illegible] నుండికి "నువ్వే అధ్యక్షుడువి" అని ఆశపెట్టారన్నారు. కావలి నుండి అయితే దార్ల లేక ఇంజనీరు; మాలెం నుండి అయితే పెళ్ళకూరు; సమితి అధ్యక్షుల నుండి

—కొనసా 6వ పేజీలో

Edited, Printed & Published by N. Sree Ramamurthy, Printed at the Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (A.P.)